ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చదువుచున్నారా?
కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
వ్యాసాలు దీనిలో ఉన్నాయి!!
విమర్శకుంచి ప్రచురణకు చదవండి.

Regd No. M. 1118.

ఆంధ్రపత్రిక

సంపుటం 48 సంచిక 152

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

మంగళవారం 3-10-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

మీకు మీ తలుపాల...
పిల్లలకు వాడండి...
[illegible]
[illegible] Tire [illegible]
[illegible]
[illegible] (ఆంధ్ర).
[illegible] (ఆంధ్రప్రదేశ్)

సిరియాలో తిరుగుబాటుపట్ల నాసర్ నిగ్రహానికి నెహ్రూ ప్రశంస

అచటి పరిణామాలు భారత్‌కు ఆందోళనగా ఉన్నవని వెల్లడి

మధురవెడుతూ హైదరాబాదులో ప్రధాని గోష్ఠి: అభ్యర్థులనిర్ణయంపై వెనుకబడ్డవర్గాలఫిర్యాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 2:

"సిరియాలో జరుగుతున్న సంఘటనలపట్ల మనకు అత్యంత ఆసక్తి వుండడము సహజము. అధ్యక్షుడు శ్రీ నాసర్ నిగ్రహముచూపి, ఈ సమస్య శాంతియుతముగా పరిష్కారం కావాలి అని అన్నందుకు వారిని అభినందిస్తున్నాము" అని నేడు బేగంపేట విమానాశ్రయంలో సిరియా సమస్య గూర్చి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ చెప్పారు.

ఐక్యరాజ్యసమితి కార్యదర్శి సిరియా కుకములో ఏర్పడిన ప్రతిష్టంభనము గూర్చి అడుగగా 'అది ఎలా పరిష్కారమవుతుందో తాము చెప్పలేమని, ఇతరులను ఉపేక్షించడానికి వీలులేక పోయినా అది రెండు అగ్రరాజ్యాలు అమోదించవలసిన సమస్య' అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఐక్యరాజ్యసమితి సమర్థవంతముగా వ్యవహరించాలంటే మెజారిటీ ఇంతవుంది, అంతవుంది అనిగాక కలసి మెలసి పనిచేయడము అవసరమనీ, అందుకు అంగీకారము కావాలని, అంగీకారానికి రావడముకోసము మనము కూడా కృషిచేశామని ప్రధానమంత్రి చెప్పారు.

సమితిలో ఏర్పడిన 'కూర్పుసమితి'కి ప్రధానంగా అనగా ఉన్నతి కార్యనిర్వాహక సమితిలో ఏర్పడిన వివాదము లేదనీ, అది పనిచేస్తూనే వుంటుందని చెప్పారు.

బెనుకబడిన తరగతులకు చెందిన వారిమంటూ అరోపణ విశేషముగా చెప్పకోవలసిరావడం నాకు నానుభూతిలేదు" అని నేడు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ హరిజనులు, ముస్లిములు, క్రైస్తవులు తదితర బెనుకబడినవర్గాల తరపున వినతి పత్రమును సమర్పించడానికి వచ్చిన శ్రీ ఎస్. నాగప్పకు చీవాట్లు పెట్టారు.

బెనుకబడిన తరగతుల తరపున ఒక వినతిపత్రము సమర్పించ వలసివుందని శ్రీ నాగప్ప అనగా ప్రధానమంత్రికి కోపముకుప్పి 'ఎల్లకాలం బెనుకబడిన భారమంటూ ఊరేగటము బాగా లేదని, ఎవరినీ శాశ్వతముగా బెనుకబడిన వారనటానికి వీలులేదని' అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శ్రీ నాగప్పను, తదితరులను ప్రధానమంత్రికి పరిచయంచేశారు. ప్రధానమంత్రి వారితో కరచాలనము చేశారు.

ప్రధాని శ్రీ నెహ్రూ కంటు లాల్ బహదూర్ శాస్త్రి కూడా వచ్చారు.

రాయభారవర్గము సమర్పించిన విజ్ఞప్తులో ఇల్లా తెలియజేశారు. "రాష్ట్రంలో మొత్తము జనాభా 8½ కోట్లలో గిరజనులతో కలిసి హరిజనులు 18%, ముస్లిములు 15%, క్రైస్తవులు 8% ఇతర బెనుకబడిన తరగతులకు చెందినవారు 88% వున్నారు. కాంగ్రెసు టిక్కెట్టు ను ఈ వర్గాలకు జనాభా దామాషాను ఇవ్వాలి. దురదృష్టవశాత్తు ప్రదేశ్ ఎన్నికల సంఘంలో ఈ వర్గాలకు ప్రాతినిధ్యము లేకుండా పోయింది. కాబట్టి రాజకీయాల ప్రభావమును ఎన్నికలపుడు తాము అధికారములోకి వచ్చడానికి ఉపయోగించే వారినే అభ్యర్థులుగా నిర్ణయిస్తున్నారు. తత్ఫలితముగా హరిజనులు, గిరిజనులకు విశ్వాసపాత్రమైన వాయకులను విస్మరించడము జరుగుతోంది. దీని పరిణామం తీవ్రముగా వుండగలదు. ఇతరులనుకబడినవారినితి మరీ అధ్వాన్నముగా వుంది. జనాభానుబట్టి గవలసిన స్థానాలాల్లో కనీసము సగము కూడా వచ్చేటు కనబడటములేదు. ముఖ్యమంత్రి అధ్యక్షతనము పైన తెల్పిన అల్పసంఖ్యాక వర్గాల ప్రతినిధులు, కాంగ్రెసు అధ్యక్షునితో కూడిన ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. ఈ సంఘం సిఫార్సు చేసినవారిని ప్రదేశ్ ఎన్నికల సంఘం, కేంద్ర ఎన్నికల సంఘంవారు అమోదించాలి.

ఉదయం 10-10 కి రావలసిన ప్రధాని ప్రత్యేక విమానం [illegible] ఆలస్యంగా బేగంపేట విమానాశ్రయంలో దిగింది. ప్రజల హర్షధ్వానాలను ప్రధాని ముకుళితహస్తుడై స్వీకరించారు.

విమానంనుండి దిగగానే ప్రధాని శ్రీ నెహ్రూకు గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, శాసనసభ సభాపతి శ్రీ కాళేశ్వరరావు, శాసనపరిషత్ అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు ప్రభృతులు పూలమాలలు వేశారు.

బేగంపేట విమానాశ్రయంలో 45 నిముషాలు గడిపాక ప్రధాని మధురకు వెళ్లారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రధాని విమానంలోనే వెళ్లారు. ప్రధానివంట శ్రీమతి ఇందిరాగాంధి, దేశీయాంగమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి, పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దర్బారీ సింగ్ కూడా వున్నారు.

అమెరికా ఆలోచన

వాషింగ్టన్, అక్టోబరు 2: సిరియా కొత్త ప్రభుత్వం తమను గుర్తించవలసిందని అమెరికాను కోరినట్లు విదేశాంగ శాఖ తెలియజేసింది.

డమాస్కస్ అభ్యర్థన పరిశీలనలో కలదని తెలియపరచిందికూడా.



దర్యాప్తు సంఘానికి ముందే పంజాబ్ సమస్య తేల్తుందట

మాస్టర్ తారాసింగ్ ఆశాభావం

అమృతసర్, అక్టోబర్ 2:

సిక్కు ఆరోపణల దర్యాప్తుకు ఉన్న అధికార సంఘాన్ని నియమించకముందే తమ పార్టీకీ, ప్రభుత్వానికీ మధ్య పరిష్కారం కుదురవచ్చునని మాస్టర్ తారాసింగ్ నేటి సాయంత్రం ఇక్కడ అన్నారు.

అయితే ఈ విధమైన ప్రతిపాదన ఏదీ ప్రస్తుతం పరిశీలనలో లేదని కూడ మాస్టర్ తారాసింగ్ విశదం చేశారు.

'అయితే ఉన్నతాధికార సంఘం లేకుండా అయినా పరిష్కారం లభిస్తుందనే ధైర్యముంది' అని మాస్టర్ తారాసింగ్ అన్నారు.

'తిరిగి నా కుటుంబ సభ్యుల మధ్య ఉండటానికి ఎంతో వ్యత్యాసం ఉంది' అని స్వర్ణదేవాలయ కుటీరంనుండి స్వగృహానికి తిరిగి వచ్చిన శ్రీ తారాసింగ్ పత్రికా విలేఖరులతో అన్నారు:

'కోలుకున్న తరువాత మీ కార్యక్రమం ఏమిటని ఒక విలేఖరి ప్రశ్నించగా ముందు నన్ను కోలుకోనివ్వండి' అని శ్రీ తారాసింగ్ అన్నారు.

'విచారణ సంఘానికి తమ అభ్యర్థిని నను నివేదించటానికి తరువాదనను తియారు చేసుకోవటం అకాలీదళపు తక్షణ కర్తవ్యం. అయితే ఇంతకుముందుగానే ప్రభుత్వంతో పరిష్కారానికి రాకపోతే మాత్రమే ఇది అవసరం' అని శ్రీ తారాసింగ్ వివరించారు.

ఉన్నతాధికారసంఘ సభ్యుల విషయంలో మన్యవర్గుల ద్వారా తమకు అందిన పేర్లు సంతృప్తికరంగా ఉన్నాయని శ్రీ తారాసింగ్ అన్నారు. పేర్లు బయట పెట్టటానికి ఆయన నిరాకరించారు.

త్వరలో ప్రధాన మంత్రిని కలుసుకునే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ తారాసింగ్ 'అవకాశం ఎప్పుడూ ఉంది. అయితే ఈ క్షణాన అలాంటి కార్యక్రమ మేమీ లేదు' అని అన్నారు.

తారాసింగ్ ఆరోగ్యం

నేటి సాయంత్రం శ్రీ తారాసింగ్‌ను పరీక్షించిన ఇద్దరు డాక్టర్లు ఆయన చాల బలహీనంగా ఉన్నారని వెల్లడించారు.

నేటిపగలు తినవలసిన రెండు ఔన్సుల చొప్పున పాలు పళ్ళరసాలు ఆయనకు పండ్లరసం ఇచ్చారు.

శ్రీ తారాసింగ్ నేడు [illegible]

సలుగురు కార్యదర్శుల రష్యా పథకానికి అమెరికా తిరస్కృతి

గోతుల్లో మీ పేలు దూరుతున్నట్టు వెన్సన్ విమర్శ

ఒక ప్రముఖ నాయకుణ్ణి సమితే నియమించాలని సూచన

న్యూయార్క్, అక్టోబర్ 3:

ఐక్యరాజ్యసమితికి తాత్కాలికంగా నలుగురు సభ్యులతో కార్యనిర్వాహక సంఘాన్ని నియమించాలని సోవియెట్ రష్యా ప్రతిపాదించిన పథకం నిజమైన రాజీ ప్రతిపాదన కానేకాదని సమితిలో అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ పేర్కొన్నారు.

సమితి ప్రధాన కార్యదర్శిగా హామర్‌షెల్డ్ స్థానంలో ఆయనకు తగినటువంటి విశేష ప్రతిభావంతుడైన ప్రథమ ముని నియమించ వలసిందిగా సమితి సర్వప్రతినిధి సభను అరిచారు.

సోవియెట్ ప్రతిపాదనను "గోతులు వుంటే"గా అమెరికన్ వర్గాలు తీవ్రవంతిరం విమర్శించినవి.

"అందులోని మొదటి గోయి సమితి ప్రధాన కార్యదర్శి బదులు తాత్కాలికంగా సమితి సచివాలయ ప్రధాన కార్యనిర్వహణాధికారిని నియమించడం" అని అధికారవర్గాలు పేర్కొన్నవి. ఇందులోవున్న తీక్షణత అనిర్వహణాధికారి ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలి తీర్మానాలను అమలుపరచే అధికారం పొందివుండకపోవడమన్నవి.

ముగ్గురు డిప్యూటీలు "వీటో" ఉపయోగించే ఉద్దేశం తమకులేదని రష్యనులు చెప్పడం మరొక "బోనస్" అని పేర్కొన్నవి. "వీటో" ఉపయోగించరాదని ఇదమిద్ధంగా చెప్పకపోవడంలోనే రష్యా ఎత్తుగడ వున్నదన్నవి.

సమితి కార్యనిర్వహణశాఖ నలుగురు సభ్యుల అధిష్ఠానవర్గం అధ్వర్యంలో పని చెయ్యాలని పశ్చిమ ఆఫ్రికా రాజ్యమైన గినీ ఇంతకుముందు సూచించింది.

గినీ విదేశాంగమంత్రి శ్రీ బాయిస్ లాన్యానా బీరోగ్వి మాట్లాడుతూ అగ్రరాజ్యత్రయం ప్రతినిధులు ముగ్గురితోకూడ సలహా సంఘం సహాయంతో పనిచేసే ఒక్క ప్రధాని కార్యదర్శిని నియమించవలసిందని, ముగ్గురు సలహాదారులుకూడా ప్రధాన కార్యదర్శి హోదా పొందివుండాలని అన్నారు.

నిజానికి రష్యా బలపరుస్తున్న పథకం కూడా ఇట్టిదే. కార్యదర్శిత్రయ నియామకం గురించి రష్యా మొదట పట్టుబట్టి ఇప్పుడు పైనవరణ చేసింది.

రెండింటి జగుపుతామని అయినావుండాలి, లేదా పార్లమెంటును రద్దుచేస్తామని అయినా వుండాలి అని పరిశీలకులు భావిస్తున్నారు.

బెర్లిన్ సమస్య గురించి ప్రస్తావించి అధ్యక్షుడు ప్రస్తావించి కమ్యూనిస్టుల దౌరాంపులను ఎదుర్కొనడానికి పాశ్చాత్య మిత్రరాజ్యాలు సమైక్యంగా నిలచి, దృఢవైఖరి అవలంబించాలన్నారు.

స్వతంత్ర, పాన్యభౌమాధికరయుత అల్జీరియా ప్రభుత్వం ఫ్రాన్సుతో సహకరించాలని, అట్టి అల్జీరియాలో యూరోపియనులకు తగు హక్కులు హామీలు వుండాలని అన్నారు.

ఒకవేళ ఇది సాధ్యం కాకపోయిన పక్షంలో ప్రత్యేక రక్షిత మండలాలలో యూరోపియనులను చేర్చివుంచాలని, లేదా కోరినవారిని ప్రభుత్వ సహాయముతో ఫ్రాన్సుకు తరలించాలని చెప్పారు.

రష్యాచే మరొక అణు బాంబు ప్రయోగం

వాషింగ్టన్, అక్టోబర్ 2: సోవియట్ రష్యా నేడు వాతావరణంలో మరొక అణు బాంబు ప్రయోగించిందని అణుశక్తి సంస్థ నేడు ప్రకటించింది.

చర్చిలో మొరార్జీ 'ప్రబోధం'

న్యూయార్క్, అక్టోబరు 2: ఇంతవరకూ చర్చి గడపఎక్కని భారతి ఆర్థికమంత్రి నిన్న ఒక చర్చికి వెళ్లటం తటస్థించింది. తీరా వెళ్లిన తరువాత ఆయనను అక్కడివారు 'ప్రబోధం' చెయ్యమని అర్థించగానే అల్పాస్యాపోయారు.

ఇక్కడికి 35 మైళ్ళదూరంలో ఉన్న ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయ చర్చిలో ఈ సంఘటన జరిగింది.

అయితే శ్రీ దేశాయ్ అనుకోకుండా సెత్తినపడిన ఈ కార్యభారాన్ని అభినందనీయంగా నిర్వహించారు.

ఒక క్రైస్తవేతరుడు, ప్రార్థన సమయంలో ప్రబోధం చేయమని ఆహ్వానించటం విశ్వవిద్యాలయ చరిత్రలో ఇదే ప్రథమం.

ఆల్జీరియాలో తిరిగి విపత్తువస్తే ప్రత్యేకాధికారాలు

డిగాల్ హెచ్చరిక: తిరుగుబాటుదార్లతో చర్చలకు సిద్ధమేనని అధ్యక్షుని హామీ

పారిస్, అక్టోబరు 3:

అల్జీరియా విషయంలో మరొకసారి విపత్కర పరిస్థితి ఏర్పడితే తాము మళ్లీ విశేషాధికారాలను చేపట్టవలసివస్తుందని ఫ్రాన్సు అధ్యక్షుడు శ్రీ ఛార్లస్ డిగాల్ గతరాత్రి హెచ్చరించారు.

రేడియో, టెలివిజన్‌లలో ఆయన ప్రసంగిస్తూ అల్జీరియాలో తిరిగి శాంతి నెలకొల్పేందుకు తిరుగుబాటు వాయకులతో ఒప్పందానికి మరొకసారి ప్రయత్నించి తాను సంసిద్ధుడనేనని, అల్జీరియాలో తాత్కాలిక ప్రభుత్వమూ, సాయుధబృందమూ ఏర్పాటు చెయ్యడం తమ అభిమతమని విశదపరిచారు.

జాతి సమైక్యతకు ఆయన విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజకీయపాత్రలు కదుగుబాటు వాయకులతో ఒప్పందానికి మరొకసారి ప్రయత్నించి తాను సంసిద్ధుడనేనని, అల్జీరియాలో తాత్కాలిక ప్రభుత్వమూ, సాయుధబృందమూ ఏర్పాటు చెయ్యడం తమ అభిమతమని విశదపరిచారు.

జాతి సమైక్యతకు ఆయన విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజకీయపాత్రలు కదుగుబాటు వాయకులతో ఒప్పందానికి మరొకసారి ప్రయత్నిస్తున్న కల్లోలాభిప్రాయములను, తన విధానాల అమలుకు తీవ్ర ప్రతిబంధకాలు కలిగిస్తున్న అతివాదులకు తగు హెచ్చరికలు చేశారు. ప్రెంచి ప్రజలకు తగు పాఠం చెప్పగలదని గట్టిగా చెప్పారు. దీని అర్థం కొత్తగా రిఫరెండం జరుపుతామని అయినావుండాలి, లేదా పార్లమెంటును రద్దుచేస్తామని అయినా వుండాలి అని పరిశీలకులు భావిస్తున్నారు.

బెర్లిన్ సమస్య గురించి ప్రెంచి అధ్యక్షుడు ప్రస్తావించి కమ్యూనిస్టుల దౌరాంపులను ఎదుర్కొనడానికి పాశ్చాత్య మిత్రరాజ్యాలు సమైక్యంగా నిలచి, దృఢవైఖరి అవలంబించాలన్నారు.

స్వతంత్ర, పాన్యభౌమాధికరయుత అల్జీరియా ప్రభుత్వం ఫ్రాన్సుతో సహకరించాలని, అట్టి అల్జీరియాలో యూరోపియనులకు తగు హక్కులు హామీలు వుండాలని అన్నారు.

ఒకవేళ ఇది సాధ్యం కాకపోయిన పక్షంలో ప్రత్యేక రక్షిత మండలాలలో యూరోపియనులను చేర్చివుంచాలని, లేదా కోరినవారిని ప్రభుత్వ సహాయముతో ఫ్రాన్సుకు తరలించాలని చెప్పారు.

మన సాంఘిక.....

"... ఏం?... మన పేరు మన్నా పేరు వేలు గడిస్తున్నామా, ఏవన్నానా ధర్మాసుపత్రికి చెళ్లడానికి - ఏదో బీదగు మా స్త్రీగాళ్లమూ-అంచేత మనకి సర్వింగ్ హోమే చాలే అన్నాను మా ఆవిడతో..."

ముఖ్య ప్రకటన

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారు తయారుచేయు ఆసవారిష్టములను ఆంధ్రప్రదేశ్‌లో (హైదరాబాద్ డివిజన్‌గాక, మిగత ప్రాంతములకు) కొత్తగా నియమింపబడిన డిస్ట్రిబ్యూటర్

మేము తియారుచేయు ఆసవారిష్టములకు (అనగా సారాయము కలిసిన మందులను) యెక్కువ శ్రద్ధతో పంపకము చేయుటకై మేము యీ క్రింద తెలిపినవారిని డిస్ట్రిబ్యూటరుగా నియమించితిమని ప్రకటింపమిక్కిలి సంతసిస్తున్నాము.

ఆక్సీ ట్రేడ్ ఏజెన్సీస

పులిపాటివారి వీధి, పి. బి. నెం. 116, విజయవాడ-1.

వీరు మా ఔషధములను ఆంధ్రప్రదేశ్ మొత్తముపైన (హైదరాబాద్ డివిజన్ మినహా) పంపకము చేయుదురు. (హైదరాబాద్ డివిజన్‌కు మేము యిదివరకే మెసర్సు ఫారియర్స్, 6997, గాజా మొదలి వీధి, సికిందరాబాద్, వారిని యిటి విధమైన డిస్ట్రిబ్యూటరుగా నియమించియున్నాము.)

కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లోని మా ఖాతాదారులు, బోపతులు, యిదివెందలు మా ఆసవారిష్టములను పైన తెలిపిన డిస్ట్రిబ్యూటరు ద్వారా (తమ ప్రాంతములకు సంబంధించిన మా డిస్ట్రిబ్యూటరు ద్వారా) పొందగోరువారు, వారిచ్చు యిచ్చిన ఆర్డర్లను వెంటనే జాగ్రత్తగా అమలుపర్చబడునని ఆశించుచున్నాము.

స్థానిక డిస్ట్రిబ్యూటర్లద్వారా అందజేయుచు పై సొసైటీ ఆసవారిష్టముల విశదప్రకటనము యీక్రింది విధముగా వుండగలదు:

ఔషధము పేరు	వ్యాధి లక్షణములు	ఔషధము పేరు	వ్యాధి లక్షణములు
అభయారిష్ట	మలబద్ధమును	కనకాసవ	దీర్ఘకాల గుండెపడేనము, ఉబ్బసము
హరిఫలారిష్ట	రక్త విరేచనములు	కస్తూరిద్రవ్య రసాయన	కస్తూరితో తయారు ఉత్తేజమునకు
అశ్వగంధారిష్ట	నరములు టానిక్		
అమృతవల్లి కషాయ	రక్తవృద్ధికి టానిక్	కుటజారిష్ట	రక్త విరేచనలకు
బృహత్ అమృతవల్లి కషాయ	రక్త శుద్ధికరము	లోహాసవ	దీర్ఘజ్వరము, పాండువులో, లివర్ బ్యాధులో
అర్జోహరారిష్ట	మూలవ్యాధికి		
అశోకారిష్ట	స్త్రీల టానిక్		
వాసారిష్ట	దగ్గులకు, గుండె పడేశములకు	మృగమదాసవ	కస్తూరి టానిక్ పౌర్
వాతహరారిష్ట	వాతి నొప్పులకు	మృతసంజీవని కషాయము	టానిక్, శక్తివృద్ధికి
దశమూలారిష్ట	శక్తి, ఉత్తేజానికి	పంచతిక్త కషాయ	చలి జ్వరములకు
ద్రాక్షారిష్ట	నిస్సత్తువకు, నీరసమునకు	ప్రసూతారిష్ట	తల్లుల కొమ్ము టానిక్
జక్రిదారి కషాయ	లివర్ వ్యాధులకు, కామెర్లకు	పునర్నవాసవ	జలకోశము,
		రితిపలబ రసాయన	మానసిక దౌర్బల్యము ఆకలి కలుగుట
క్షీరకాద్యారిష్ట	క్షీర కోరువ్యాధులకు నోటి పూతకు	సంజీవని రసాయన	పారదు మైనటానిక్
క్షీర్ణకరారిష్ట	జీర్ణ మనకులటానికి	సోనితపోధక	గర్భస్రావములకు బహుళములకు
కర్పూరారిష్ట	అతిసారం, వాంతులకు లేక వాంతులకు	శ్వాసారి	ఉబ్బసమునకు

గమనిక: పైన తెలిపిన ఔషధముల పట్టిలో 'అరిష్ట' లేక 'ఆసవ' అని చివరగల ఔషధములు అన్నియు ఆయుర్వేద ఔషధములు మాత్రమే. ప్రాచీనయునాని ఔషధములు. ఇట్టి ఔషధముల పేర్లన్నియు త్వరలో సూచిక, కొత్త పుస్తకాలద్వారా ప్రకటింపబడును. మరియు మేము త్వరలోనే సిద్ధపరచిన ఆయుర్వేద తైలములు, [illegible] ప్రకటింపబడును.

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & పింపెనీ ప్రైవేట్ లిమిటెడ్
నం. 18/1. & 19. లోయర్ సిర్కులర్ రోడ్. కలకత్తా-1.

ప్రపంచంలో ఉత్తమ రాజ్యాంగం

భారతదేశానిదేనని శ్రీ అయ్యంగార్ అభిభాషణ

లండను, సెప్టెంబరు 28: "రాజ్యాంగం: పార్లమెంటరీ విధానం" అనే విషయంమీద; కామన్వెల్తులో చర్చను ప్రారంభిస్తూ శ్రీ అనంతశయనం అయ్యంగారు "భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలో ప్రజాస్వామ్య ప్రాతిపదికమీద నెలకొన్న రాజ్యాంగాలన్నింటికంటే సంపూర్ణమైన" దన్నారు. ఎందుకంటే భారతదేశం అన్ని రాజ్యాంగాలను వాటిలోని లోపాలను తరచి చూసింది. నిజానికి ప్రపంచంలో ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయడానికి కావలిసిన ప్రయత్నం జరగడమే లేదు. నియంతృత్వానికే ఎక్కువ ప్రయత్నం కొనసాగుతున్నది. ప్రజాస్వామ్యం విఫలమైనచోట్ల దానిని పునరుద్ధరించడానికి ప్రయత్నాలు జరగాలి. బలవాధిపత్యం వున్నచోట సాధ్యమైనంత త్వరలోనే సమసిపోగలదని మేం ఆశిస్తున్నాం" అని చెప్పారాయన.

"ఒక్క ప్రజాస్వామ్య ప్రభుత్వాలలోమాత్రమే ప్రజాధిపత్యం వున్నది మరే ప్రభుత్వ విధానంలోను ప్రజలకి అధికారంలేదు అని ఆయన ఉద్ఘాటించారు.

"నూతనదేశంలో నియంతృత్వాన్ని స్థాపించేయా అంటే పాలకులరంగు మార్చేమన్నమాట! కాని పార్లమెంటు విధానం రంగులకు; హంగులకు అతీతమైంది"అంటూ ఆయన "ఒక్క పార్లమెంటు విధానంలోనే, ప్రజలకు తమకు తిండీ గుడ్డా పుష్కలంగా లభిస్తున్నంతకాలం ఎవరూ పరిపాలిస్తున్నారూ అన్నది గమనించకుండా నిశ్చింతగా వుంటారు" అని పేర్కొన్నారు.

"ప్రజాస్వామ్యం విఫలమైన దేశాలలో అది ఎందుకు విఫలమైనదో పరిశోధించి తెలుసుకోవాల్సింది"గా ఆయన కమిటీకి సూచించారు.

అమెరికాలో భారత రాయబారి భార్య శ్రీమతి ఆర్. కె. నెహ్రూ కీల్పాక్‌లోని బాలవిహార్‌ను సెప్టెంబరు 28న సందర్శించారు.

ఉత్తరమండలం ఘోర పరాజయం

దలీప్ ట్రోఫీ క్రికెట్ పోటీ

మద్రాసు, అక్టోబరు 2:

దలీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంటు సందర్భంగా మూడు రోజులుగా ఇక్కడ దక్షిణ, ఉత్తరమండలాలకు జరుగుతున్న పోటీలో ఉత్తరమండలంను దక్షిణమండలం ఇన్నింగ్స్ 88 పరుగుల తేడాతో ఓడించింది. నేడు 'లంచ్' విరామానంతరం 15 నిమిషాలకు ఉత్తరమండలం 166 పరుగులకు రెండవ ఇన్నింగ్స్ ముగించింది.

48 పరుగులకే మొదటి ఇన్నింగ్స్ ముగించిన ఉత్తర మండలం, రెండవ ఇన్నింగ్స్ వెంటనే ప్రారంభించినేడు మధ్యాహ్న భోజన విరామ సమయానికి ఏడు వికెట్లకు 160 పరుగులు గావించింది.

దక్షిణ మండలం మొదటి ఇన్నింగ్స్ 802 పరుగులు చేసిన విషయం మీకు తెలిసిందే.

శ్రీ మిల్కాసింగ్ 151 పరుగులు చేసి ఔట్ అయినారు. ఘటియా విసిరిన బంతిని మిల్కా త్రిప్పి కొట్టగా రాజేందర్ పట్టుకొన్నారు.

మొదటి ఇన్నింగ్స్‌లో ఉత్తర మండలం పై ఫాలోఆన్‌కి దక్షిణ మండలం కాలర్లు కస్తూరి రంగన్ వి. వి. కుమార్ లు ప్రధాన కారకులు.

నిన్న సాయంకాలం ఆట ఆపుచేసే సరికి ఉత్తర మండలం రెండవ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లకు 55 పరుగులు చేసింది.

స్కోరు సంగ్రహ స్వరూపమిది:

దక్షిణమండలం: మొదటి ఇన్నింగ్స్ 802 (మిల్కా 151 ఎస్. వి. ఎస్. మణి 40; శ్రీ సీతారామ్ ఎక్కువ వికెట్లు పడ్డ పరిచారు. తరువాత 85 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టారు).

ఉత్తర మండలం: మొదటిఇన్నింగ్స్ 48 (అందరికంటె వి. మెహ్రా-14 పరుగులు చూసారు. [illegible] రంగన్ 28 పరుగులకు నాలుగు వికెట్లు, వి. వి. కుమార్ ఎనిమిది పరుగులకు నాలుగువికెట్లు, కృపాల్ రెండు పరుగులకు ఒకవికెట్ పడ్డ పరిచారు).

ఉత్తర మండలం: రెండవఇన్నింగ్స్ (లంచ్ వేళకు)ఏడువికెట్లకు 160పరుగులు భాటియా 52, హనీఫ్ అహమ్మద్ 25 పరుగులు చేసి ఔట్ అయినారు. భూపేందర్ సింగ్ 31 పరుగులు గావించి ఔటు కాలేదు.

భారతీయ ఆటగాళ్ల చంచల వైఖరి

డబుల్స్‌పోటీలో ఓటమి కారణాల వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 1: అమెరికా భారత్ జేబిస్ అంతర్ మండలం సెమిఫైనల్స్‌లో నేడు గండబరోజున—డబుల్స్‌పోటీలో అమెరికనులు ఛక్ మెకిన్లీ, డోనాల్డ్ డేల్‌లు, భారత ప్రతినిధులు శ్రీ ఆర్. కృష్ణన్, శ్రీ ప్రేమ్‌జిత్ లాల్‌లను 6-7, 6-0, 6-8, 6-2 గేముల్లో ఓడించారు.

నిన్న అమెరికా, భారత్‌లు చెరి ఒక సింగిల్స్‌పోటీని గెలుచుకొనివున్నందున ఇప్పటికి అమెరికా 2-1 న్యూటీలో ఆధిపత్యం వహించివున్నది. సోమవారంనాడు మిగిలిన రెండు సింగిల్స్ న్యూటీలు జరుగుతవి. ఆ రెండింటినీ భారత్ గెలుచుకొంటే అంతిమవిజయం మనదే అవుతుంది. ఒక్కటిపోయినా ఓటమికి తలవొగ్గక తప్పదు.

నేడు డబుల్స్‌న్యూటీలో భారతీయుల ప్రతిభ ఆరంభ శూరత్వమే అయింది.

మొదటి సెట్టులో ఉక్కుగోడగా నిలచి గెలుపొందిన భారతీయశ్రేణి తదనంతరం పెలుసుమట్టిగోడై అమెరికనుల దెబ్బలకు లోటులు వారింది.

మొత్తము 110 నిమిషాలు సాగిన న్యూటీలో మొదట్లో బంతిని త్రిప్పికొట్టడంలో అసదృశశక్తి యుక్తులు చూపారు.

మెరుపులే బంతితికి అడ్డం వెళ్ళికొట్టారు. కుడినుంచి ఎడమకు, ఎడమనుంచి కుడికి బంతులు ధాటీగా కొట్టుతుంటే పాతకాలపు వీరచరితులుఖడ్గపు ప్రేటులు జ్ఞాపకానికి వచ్చినవి. ఎక్కువగా వచ్చిన బంతిని బలంగా మొట్టేసరికి ప్రత్యర్థులకు అందేది కాదు; పాయింటు వచ్చేది.

మొదటి సెట్టులో చక్కటి డ్రైల్స్, పిరంగి గుండువంటి స్మాషెస్ వేసిన ప్రేమ్‌జిత్ తిరాది, రెండవసెట్టు మొదటిసర్వీస్ గేమునుంచి అనేకసార్లు తప్పిదాని చేశారు. ప్రేక్షకుల నిశితవిమర్శలకు మరీ ఉద్రిక్తుడై బంతిని గేటుఅవలకు వీలైనంతదూరంలో వేసి భారత్ ఘోరంగా జయానికి గొప్పసేవ చేశారు!

ఎల్లప్పుడూ పిరంచిత్తంతో, వికాగ్రతతో వుండే కృష్ణన్‌కూడా భారతీయ దౌర్భాగ్యంగా దృష్టివిపలేక, కేంద్రీకరించలేక ఔటుకో, సెట్టులోకో బంతి కొట్టి ఆత్మవిధ్వంసనకు అధికసహాయం చేశారు.

చెన్నరాష్ట్రి చదరంగం పోటీలు

మద్రాసు, అక్టోబరు 1: చెన్నరాష్ట్రి చదరంగ పోటీలలో నేటిసాయంకాలం నాలుగ రౌండ్ పోటీలు ముగిసేసరికి శ్రీ బి. ఎస్. బాలకృష్ణన్, శ్రీ టి. వి. వెంకటరామన్ చెరిమూడున్నర పాయింట్లతో ముందడుగు వేసివున్నారు.

శ్రీ కె. రామరత్నం, శ్రీ వి. ఎస్. నారాయణన్ చెరి మూడు పాయింట్లు సంపాదించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

బుధవారం, అక్టోబరు 4

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6.30 సుప్రభాత్ 6-35 భక్తిరంజని: పేలుకోలపు 6-55 కార్యక్రమ వివరణ 7-15 కర్ణాటక గాత్రసంగీతం 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీతశిక్షణ: రాగ ఆసావేరి.

మ॥ 11-40 ఉన్నతి పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 మహిళాసమాజం 1-30 అరీ అక్బర్ ఖాన్: సరోద్ 2-00 వి వలె 2-10 ఉ. వా. 2-20 వి వలె 2-30 వాతావరణ సూచన.

సా॥ 6-00 [illegible] ప్రకటనలు (ప్రాంతీయ వా. 6-15 వన్యమృగ సమాజం: (ఉర్దూ) ప్రసంగం 6-25 కదంబ కార్యక్రమము 7-15 అదాన్ ప్రదాన్. 7-30 శ్రోతలు కోరిన పాటలు 8-00 కౌదంబిని: నాటిక (విజయవాడనుండి రిలే) 8-30 బి. భువనేశ్వరి 9-15 ఉ. వా. 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-50 సుబ్బలక్ష్మి సంగీత 10-00హీరాబాయ్ బరోడేకర్: ఖయాల్ అభోగి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె.

మ॥ 11-40 ఎ వలె 12-10 ఆకాశవాణి వాద్యబృందం 12-30 ఎ వలె 2-00 కర్ణాటక సంగీతం చేరి 2-30 వాతావరణ సూచన.

(30.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 9-15 క్షేత్రజ్ఞ పదాలు: జయలక్ష్మి సంతానం 9-30 ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 భక్తి రంజని (హైదరాబాద్ రిలే) 6-55 [illegible] వార్తలు 7-15 హైదరాబాద్ వలె. 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా.

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ రిలే) 12-10 గీత కదంబం 12-30 కార్మికుల కార్యక్రమం 1 మహిళా సమాజం (హైదరాబాద్ రిలే) 1 40 రేడియో సంగీతగోష్ఠి 2 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 వారాచిత్రాల సమీక్ష 7-40 విరాను సంగీతం 7-45 లలిత సంగీతం 8 కౌదంబిని: నాటిక 8-30 ఆకాశవాణి వాద్యబృందం 8-45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు 9-15 లలిత సంగీతం: 9-30 (ఢిల్లీ రిలే) 9-50 బి. హెచ్. కనకదుర్గాంబ: వీణ 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్పొడెల్ గళ్ 7-00 వాద్య సంగీతం 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 తి. వా. 7-30 రామ్నాడ్ కృష్ణన్ 8-00 మధురగీతం.

మ॥ 1-00 పెణ్లాలగం (తిరుచ్చినుండి రిలే) 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతిమంజరి 2-00 తి. వా. 2-10 వాతావరణ సూచన.

సా॥ 5-30 డి. సంపూర్ణం: వీణ 6-05 ప్రాంతీయ కెయిదిగల్ 6-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-30 కళ్ళి కిరంగం 7 45 విజ్జిల్ పిరందవళ్: తమిళ నాటిక 8-00 ఎమ్. నీలకంఠ అయ్యర్ 8-30 తిరువళ్ళూర్ వీరరాఘవన్: వయొలిన్ 9-00 భక్తి గీతాలు; పి. రాజేశ్వరి 9-30 ఇళైకోలం: మహిషాసుర మర్దని 9-45 పి. ఎస్. గోవిందస్వామిపిళ్లై: నాదస్వరం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

(211.3 మీటర్లు)

6-45 ఎ వలె 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎ వలె.

మ॥ 12-00 కా. కార్యక్రమం (తమిళము) 1-00 కదంబం 1-40 గీత మంజరి 2-00 మధుర గీతం.

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 ప్రాసిక ప్రకటనలు (ఆంగ్లం) 6-05 ఎ వలె 6-15 కార్యక్రమ వివరణ (తమిళం) 6-20 కదంబం 7-15 బృందగానం 7-30 సంగీతమాల 7-45 మట్టూరి కృష్ణారావు గారిని గురించిన జ్ఞాపకాలు; ప్రసంగము 8-00 నాటిక: (విజయవాడనుండి రిలే) 8 30 ఎ వలె 9.15 మద్రాసులో ఈ వారం 9-25 వాద్య సంగీతం 9 30 (ఢిల్లీ నుండి రిలే) 9-45పాశ్చాత్యసంగీతం 10-30 ప్రసార సమాప్తి.

సంప్రతింపుల సంఘ స్థాపన

హామర్‌షెల్డ్ చేసిన ఆలోచన: స్లిమ్‌వెల్లడి

ట్యూనిస్ సెప్టెంబరు 30: ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డు విధి నిర్వహణలో తనకు సహాయపడడం నిమిత్తం సంప్రతింపుల సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని ఒక సంవత్సరం పాటు ఆలోచించారని ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధిసభ అధ్యక్షుడు శ్రీ మాంగ్స్లిమ్ (లుసీషియా) "ఆఫ్రికా యాక్షన్"అనే వారపత్రికలో వ్రాసిన ఒక వ్యాసంలో వెల్లడించారు.

ఆ వ్యాసంలో ఇంకా యిలా వుంది: "మేము (స్లిమ్, హామర్ షెల్డు) సుదీర్ఘ సంభాషణలు జరిపినప్పుడు సమితి ప్రధాన కార్యదర్శి విధులనుగురించి బయలుదేరిన అనేక విమర్శలు గురించి తరచు ఆలోచించే వారము.

తనకు తోడ్పడేందుకు సంప్రతింపుల సంఘాన్ని నియమించాలని శ్రీ హామర్ షెల్డు ఒక సంవత్సరంగా కృషి చేశారు. నూటికి నూరుపాళ్లు తటస్థ రాజ్యాలవి దగిన రాజ్యాల ప్రతినిధులతోను, నాటోనుఆయనతనవిధినిర్వహణ సమస్య గురించి తరచు ప్రస్తావిస్తూ వుండేవారు.

ఉన్నత శ్రేణికి చెందిన వ్యక్తులతో సంప్రతింపుల సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని, అది ప్రధాన కార్యదర్శి కృషికి ప్రతిబంధకం కాకుండా దాని పరిధిని పెంచాలని, మరింత శక్తి వంతంగ పని చేయడానికి అది సహాయపడాలని శ్రీ హామర్ షెల్డు అంటూ వుండేవారు.

ఢిల్లీ సభ సారధ్యంలో ప్రధాని సామర్థ్యం

న్యూఢిల్లీ, అక్టోబర్ 1: నాలుగు రోజులపాటు యిక్కడ చర్చలు సాగించిన జాతీయ సమైక్యతా సాధన మహాసభ భారతప్రధాని శ్రీ నెహ్రూ వ్యక్తిత్వానికి సంబంధించిన ఒక విషయాన్ని-ఇంతరుముందు అంతగా ఎవ్వరూ గమనించని విషయాన్ని-వెలుగులోకి తీసుకొని వచ్చింది. అది ఒక మహాసభ అధ్యక్షునిగా సారథిగా లక్ష్యసాధనలో నెహ్రూకు కల అనుపమ ప్రజ్ఞా విశేషం.

అమిత తేజస్సు, సహనాలతో, మధ్య మధ్య ఛలోక్తులు విసురుతూ, మళ్ళీ ఇంతలో బిరుసు ముఖం పెట్టుకూ నాలుగునాళ్ళ మహాసభలో ఎంతటి 'రంధ్రాన్వేషి'కైనా ఒక్క తుణుపు మాత్రం కూడా వుండకుండా సభా కార్యక్రమాలను భారతి అగ్రనాయకుడు నడిపించారు.

రకరకాల వ్యక్తులు, రాజకీయ శిబిరంలో భిన్న కోణాలలో చూస్తున్నవారు, జాతీయ సమస్యల పరిష్కారానికి ఏకాగ్రతతో ఆలోచించి ఇంతకు ముందు ఒకచోట సమావేశంకాని విభిన్న పక్షాల నాయకులు వీరినందరినీ ఏకోన్ముఖులను చెయ్యడమేగాక సుబద్ధమైన విషయంకాదు. పార్టీ కక్షలతో వాదనలో పెనులాటలు 'నిశ్శబ్ద తక్షిక దండాధారి' నెహ్రూ - వగంబంగేయిగా అవకాశమివ్వలేదు.

"ముక్కు మీద కోపంవుంటుంది" అన్న "ప్రతిష్ఠ" సంపాదించివున్న శ్రీ నెహ్రూ నాలుగురోజుల ఉద్రిక్త చర్చలలో మచ్చుకు ఒక్కసారైనా ఆగ్రహాస్త్రం ప్రయోగించలేదు.

కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టు, స్వతంత్ర, హిందూ మహాసభ, జనసంఘం, సోషలిస్టుపార్టీల నాయకుల దృక్పథ జలధి లోతులలోని లోతులను తరిచి చూచినందువల్లనే జవాహర్‌లాల్ జయగమ్యాన్ని చేరగలిగారు.

సభ ప్రారంభంలో శ్రీ నెహ్రూ ప్రాథమిక వ్యాఖ్యలుచేస్తూ అంతలోనే మహాసభ "ఏక కుటుంబసభ"గా మార్చివేశారు. వాదనలోజల చర్చలు ముగిసేవారు మహాసభ స్వరూపం అవిభక్తంగా నే, కొక్కు చెదరకుండా వుండడం గమనార్హం.

శ్రీ నెహ్రూ, ముగింపు వ్యాఖ్యలలో వివిధ సమస్యలపై జరిగిన చర్చల సరళిని ప్రస్తావించి, వాదాలు, ఉద్రేక వాగ్వివాదాలు ఒకచెంప జరుగుతున్నా వేరొకచెంప బృహత్తర సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చెయ్యడంలో తిమకుగల శక్తి, మహాశక్తి లేటెల్లమైనదన్నారు.

"భాషా, ప్రాంతీయ, మత దురాభిమానాలను మీ తీరంలోనే విధ్వంసం చేయకలుగుతారు. మీకు తెలుసుగా, నేను మీగురించిఎప్పుడూ ఉత్తుత్తి పొగడ్తలు చెయ్యలేదని" అని శ్రీ కె. ఎస్. మున్షీ చెప్పేసరికి శ్రీ నెహ్రూ యిచ్చిన సమాధానం ఆయన మేధ పదునుకు నిదర్శనంగా నిలచింది. "ఆ జాతీకమిటి లెండి. ఉత్తుత్తి పొగడ్తలూ సవ్యోపాయం కలిగిస్తూ వుంటవి. అవిలేనిచో జీవితంలో కుజ ఏమందండీ!" అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఓ సమయంలో డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ఉద్రక్తుడై తారస్థాయిలో గొంతెత్తి పరికి శ్రీ నెహ్రూ మర్యాద మాటలలో "తగ్గండి, తగ్గండి" అనే అర్థం స్ఫురింపజేశారు.

"ఏమండోయ్ రావుగారూ, ఎందుకు మీకంత క్షేమ, దూరదృష్టి యంత్రాలు నిశ్శేషంలా పని చేస్తున్నాయికదా?"అని సభ సారథి శాంతంగా పలికారు.

డాక్టరుగారు, పంగతి తెలుసుకొని "క్షమించండి, క్షమించండి" అని పలు సూరులు అన్నారు.

డాక్టర్ పి. డి. దేశముఖ్ ఓ సందర్భంలో "రాదాకృష్ణ పండితులు, మరికొందరు ఉదహరించిన శ్లోకాలను సంస్కృత మహా విద్వాంసులు పరిశీలించవలసి వుంటుంది" అని అన్నారు.

పంటనే నెహ్రూ ఛలోక్తి బాణం తిప్పికొట్టారు. "అవునవును. మీకేగా మేము సంతుష్టులమైనాము" అనిఅన్నారు.

ఇంకో సందర్భంలో శ్రీ నెహ్రూ సమాసపథంనుంచి కొంచెం ప్రక్కకు వంగి శ్రీ బ్రజ్ రాజ్ సింగ్ నాయక త్వానకల పోషలిస్టుపార్టీ ఎడతెరిపి లేకుండా ఏదో ఒక ఉద్యమం నడిపించడమే లక్ష్యంపెట్టుకొన్నట్లు తోస్తున్నదన్నారు.

విద్యావిషయ చర్చలలో ఆంగ్లానికివ్వబడుతున్న ప్రాధాన్యతతనకసమ్మతికరంగా లేనందున సభినుంచి వెళ్లిపోతానండోయి! అని ఒక సందర్భంలో శ్రీ బ్రజ్ రాజ్ సింగ్ అన్నారు.

పంటనే జవహర్ లాల్ నెహ్రూ జవహర్ పంటి జవాబిచ్చారు: "ఏమండోయి, ఇది సమైక్యతా సాధన మహాసభ, నిర్మమనాని కది తావుకాదు" అన్నారు నెహ్రూ.

శ్రీ నెహ్రూ కొంచెం కటువుగా మాట్లాడవలసిన సమయంకూడా రాలేకపోలేదు.

విద్యా సమస్యకు సంబంధించిన ఒక ప్రకటనలోని ఒక పారాగ్రాఫును ఒక సభ్యుడు చదివి చూపుతూ "ఏమిటండీ దీని అర్థం?" అని ప్రశ్నించారు. "అవును. అందులో వున్నదే అర్థం, టీకా, తాత్పర్యమూను" అని సభా సారథి జవాబిచ్చారు!

అంతటి మహాసభకు మహాధ్యక్షత స్థానం వహించిన పేటి నాయకుడు స్పష్టంగా ముక్తసరిగా ప్రసంగించడం మరొక విశేషం. ఆరంభోపన్యాసమూ, అంత్యోపన్యాసమూ ముక్తసరిగా, ముచ్చటగా వున్నది.

"మహాసభ నిర్ణయాలతో మేమైతే ఏకీభవించాముకాని, మా పార్టీలవిషయంలోమాటుకు పోమీలు యివ్వలేనండోయి" అని కొన్ని పార్టీల నాయకులు శ్రీ నెహ్రూకు చెప్పారు.

"మా హామీలేమీ అక్కరలేదండీ. మీరు మారాకుడా! మీ పార్టీని కూడా మార్చ ప్రయత్నించండి! ఆశపడి వేలు" అని నవ్వి శ్రీ నెహ్రూ ధైర్యపు నెత్తురు ఎక్కించారు.

ప్రజలు అర్థం చేసుకోగల హిందీ భాష ప్రచార ఆవశ్యకతను శ్రీ నెహ్రూ ఒక సందర్భంలో వివరిస్తూ మాస్కోలో తాను హిందీలో ప్రసంగించినప్పుడు సంస్కృతి పరిభాషయిన హిందీ అర్థంచేసిన ఒక రష్యన్ వనితి తన ప్రసంగాన్ని ఏలా అర్థం చేసుకోలేదని, ఇది ఒక సూచనగా మనం తీసుకోదగునని హెచ్చరించారు.

ప్రణాళికోద్యోగులకు శిక్షణ

ఆసియాసంస్థ ఏర్పాటుకు 'ఇకాఫే' ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: ప్రణాళికా రచన, తత్సంబంధ విషయాలలో 'ఇకాఫే' పశ్చిమాత్య దేశాలలోని ప్రణాళికా అధికారులకు జానియర్, మధ్యమిక, స్థాయిలలో శిక్షణనిచ్చే నిమిత్తం ఒక ఆసియా సంస్థను నెలకొల్పాలన్న సూచనకు ఆసియా ఫిక నిర్మాతల సమావేశం ఆమోదం తెలిపింది.

ఈ సంస్థ ఏర్పాటు, దాని నిర్వహణలకు సంబంధించిన వివరాలను ఒక సాంకేతిక సంఘానికి నివేదించాలని నిశ్చయించారు. బరోడా సమితి విపణి పద్ధతిలో ఇకాఫే ప్రాంతి ఆర్థిక కూటమి పండితి ఏర్పడే అదనకాళాలుమాత్రం దర్శుల ఫలితంగా కలుగలేదు. పశ్చిమత్వ దేశాలని మధ్య ఇతోధిక సహకారాలు రాలు నూచించేదే విషయం సాంకేతిక సంఘానికి వదిలారు. అయితే ఏవో తాత్కాలిక సంఘాలు, సమితులు, బదులు ఈ విషయం చూసేందుకు ఒక శాశ్వతవిభాగం ఏర్పరచాలన్న భారతి సూచనను సభ్యులు స్థూలంగా ఆమోదించారు.

శిక్షణ సంస్థను భారతదేశంలో నెలకొల్పాలని శ్రీలంక, బోలివియా, సూచించాయి, సింగపూర్‌లో నెలకొల్పనున్నని ఆస్ట్రేలియా ప్రతినిధి సభలో ఇచ్చారు. కాని బాంకాక్‌లో ఏర్పాటు చేయవలసివచ్చిన అవశ్యకతను ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి వివరించారు, అయితే సంస్థ నిర్వహణలో అభివృద్ధికి వివిధదేశాల సహాయం కోరగలమన్నారు.

అయోధ్యరాజాకు రాబడి పన్నుశాఖ నోటీసు

చెల్లదని హైకోర్టుతీర్పు

అలహాబాదు, సెప్టెంబరు 29: 1952-56 సంవత్సరాలకి స్వయపాలన రాబడి పన్నుక్రింద రు. 189964 లు చెల్లింపవలసిందిగా రాబడిపన్నుశాఖ ఫైజాబాద్ జిల్లాలోని అయోధ్య రాజాకు పంపిననోటీసు చెల్లదని అలహాబాదు హైకోర్టు తీర్పునిచ్చింది.

పన్నులను స్వాధీనం చేసుకోవటం ఏలేదేన ప్రారంభించాలో యు. పి. వ్యవసాయ రాబడిపన్ను చట్టంలో స్పష్టంగా తెల్పబడివుందని వాదు చెప్పారు. కావలసిన తొందరతొందరగా కట్టబడిట్టం లేకుండా ఏర్పాటు చేయటంవల్ల అటు ప్రభుత్వానికి, ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, చట్టాన్ని అనేకసార్లు సవరించినప్పటికీ ఇటువంటి తప్పుడొరవం అర్థరహితం

ఈ విషయంలో ప్రభుత్వానికి అశ్రద్ధ వల్లడి అవుతుందని, దరఖాస్తు అవసరమని వారు తెల్పారు. యు. ప్రభుత్వం ప్రధాన కార్యదర్శికి, ప్రతిని పంపవలసిందిగా కోరుతూ శించింది.

బళ్ళారి తాలూకాలో కరువు

పరిపాలకసంఘం విజ్ఞప్తి

బళ్ళారి, సెప్టెంబరు 29: బళ్ళారి తాలూకాను కరువు పీడిత ప్రాంతంగా ప్రకటించి, సహాయక చర్యలు ప్రారంభించాలని మైసూరు ప్రభుత్వాన్ని కోరుతూ బళ్ళారి పురపాలక సంఘం వారు తీర్మానించారు. శ్రీ కె. కృష్ణరావు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఇప్పటికి వరసగా మూడేళ్ళ నుంచి పశులాలకి పర్జాలు పురవక తాలూకా ప్రజలు బాధలు పడుతున్నారు. ఈ సమావేశానికి శ్రీ ఎ. ఆర్. మూర్తి అధ్యక్షత వహించారు.

(స్వ. వి.)

మార్కెట్ ధరలు

మద్రాసు

మద్రాసు, అక్టోబర్ 2:

నవరము (8 గ్రాములు)	రు. 98.00
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 127.50
మూసా బంగారం 10 గ్రాములు)	రు. 125.[illegible]
వెండి దిమ్మెలు రెడ్డి (1 కిలో గ్రాం)	రు. [illegible]
వెండి చిల్లర ధర (10 గ్రాములు)	రు. 2.15
వేరుశనగ మూటె (100 కిలోగ్రాం)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్ పెల్లర్ 3 యస్. యం. ఎ. రెడి	రు. 176.40
ఆముదం 226.80 కిలోగ్రాం తిరువళ్ళూరు	రు. 355.00
వేరుశనగపప్పు 80 కిలోగ్రాం	
మొదటిరకం మదురయర్	73—00
వేరుశనగ కాయలు (16.5 కిలోగ్రాం)	70—00
పిలల్ యం. యస్.	రు. 42—00
బిలోప్	రు. 41—00
రాజా	రు. 41—00
మిరపకాయలు (1 కిలోగ్రాం)	రు. 2—3[illegible]

రు. 6 కే రిస్టువాచీ!

15 జ్యాయల్సు రిస్టువాచీలు రు 6॥లకే గలవు. కొనేవారు మీ అడ్రసు వ్రాయండి:

SWISS WATCH Suppliers, (A.P-M) Faridabad, (Punjab.)

ఫిలింస్ డివిజన్

వార్తాచలనచిత్ర ప్రదర్శనములు

పిల్లల తియేటరు, మౌంట్ రోడ్. 1961 అక్టోబరు 2 నుండి 5 వరకు ప్రతిదినము సా॥ 6 గంటలకు

ప్రోగ్రాము

గాంధీ జీవితదృశ్యాలు, ఆయనస్మరణలో మాధ్యేయము, అంతిమయాత్ర, అంబర్ దర్బార్. కార్బాట్ నేవలర్ పార్క్ (వర్ణములలో), సెంబల్, నేటి భారతదేశపు చిత్రములు.

ప్రవేశపు రేట్లు: 25 న. పై.

పంచాయతి సమితి, నందికొట్కూరు, కర్నూలుజిల్లా.

చిట్ టెండరు ప్రకటన

రిజిష్టర్డు పి. డబ్ల్యు. డి. హైదరు కంట్రాక్టర్లనుండి మరియు గ్రామపంచాయితీ బోర్డులనుండిదిగువ తెలిపినపనులకై వేరువేరుగా సీలువేసిన టెండర్లుకోరబడుచున్నవి

పనుల నెం.	పని పేరు	కంట్రాక్టు విధము	కంట్రాక్టు అంచనా మొత్తము	డిపాజిట్టు మొత్తము	టెండరు పత్రము విలువ
			రు.	రు.	రు.
1.	నందికొట్కూరు పగిడ్యాల రోడ్డున మైలు 1/3 రోడ్డు డామరు కట్టుట.	కె 2	1820	46	2-04
2.	నందికొట్కూరు పగిడ్యాలరోడ్డున మైలు 1/8 రోడ్డుడామరుకట్టుట	కె 2	1920	48	2-04
3.	పగిడ్యాల ప్రాతకోట రోడ్డున మైలు 0/6 పూలవాసుకు బ్రిడ్జి కట్టుట.	కె 2	6600	165	2-04
4.	నందికొట్కూరుఅల్లూరు రోడ్డు మైలు 0/0 నుండి 8 వరకు రిపేరి చేయుట.	కె 2	12600	315	2-04

షరా: 1. పైన తెల్పిన పనులకై 15-10-61 తేదీన మధ్యాహ్నము 4 గంటల వరకు టెండర్లు స్వీకరించబడి అదేరోజున సాయంత్రము 4.30 గంటలకు క్రింద సంతకము చేసినవారిచే తెరువబడును.

2. 5-10-61 తేదీ నుండి 14-10-61 తేదీవరకు ఆఫీసుపని వేళలో టెండరు ఫారములు, షెడ్యూళ్లు పైన తెల్పిన ఖరీదుకు విక్రయింపబడును టెండరుపత్రము ఖరీదు రూ. 2-04 నందికొట్కూరు పంచాయితి సమితి "జనరల్ ఫండు అకౌంటు"కు చలాన కట్టి టెండరు ఫారములు తీసుకొనవలయును.

3. డిపాజిట్టు మొత్తము 2½% నందికొట్కూరు పంచాయితి సమితి "జనరల్ ఫండు అకౌంటు"కు చలాన కట్టి చలాన టెండరుతోపాటు కుట్టి పంపవలయును.

4. పై పనులన్నియు 28-2-62 తేదీనాటికి పూర్తికావలయును.

5. యం. డి. యస్. యస్. ప్రకారము పనిచేయవలెను.

6. అంగీకరింపబడిన టెండరువారు మరియు 2½% డిపాజిట్టు కట్టి అగ్రిమెంటు వ్రాయించి యివ్వవలయును.

7 టెండర్లు ఈ సమితి నాల్గవ కమిటీచే మంజూరుచేయబడును.

నందికొట్కూరు, కర్నూలుజిల్లా. } (సం) బి. సుందరేశన్, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు.

డేవిస్‌కప్ సెమిఫైనల్‌లో అమెరికాజట్టు విజయం

విట్మీరిడ్ చేతిలో ముఖర్జీ ఓటమి

న్యూఢిల్లీ

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

ఉదారంగా విరాళాలు ఇచ్చి నిధి సేకరణను జయప్రదం చేయండి

శ్రీశైలం జగద్విఖ్యాతమైన దివ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం భక్తకోటికి ఇంకా బాగా అందుబాటులోకి రావాలన్నా, భక్తులు తదితరులు ఏటికి ఏడాదీ దీన్ని సందర్శించేభాగ్యం కావాలన్నా ఈ మహాక్షేత్రంలో అనేక కార్యక్రమాలు. వసతులు ఏర్పడవలసిన అవసరం ఎంతైనా వున్నది. కనీసం 12 లక్షల రూపాయలైనా వుంటేనే గాని ఈ పని నేరవేరదని భావించి ప్రభుత్వం ప్రత్యేక సంఘ నియామకం ద్వారా శ్రీశైల మల్లికార్జున స్వామి పునరుద్ధరణ కార్యక్రమాలకానికి ఉద్యమించింది. పరమపవిత్రమైన ఈ మహాక్షేత్ర జీర్ణోద్ధరణకై జరుగుతున్ననిధి సేకరణ కృషిని విజయవంతం కావడానికై పిన్నలు, పెద్దలు, భక్తులు, సంస్థలు, యథాశక్తి విరాళాలు ఇచ్చి, జయప్రదం చేయవలసిందని 'ఆంధ్రపత్రిక' విజ్ఞప్తి చేస్తున్నది.

నేటి విరాళాలు

మద్రాసు, అక్టోబరు 1: శ్రీశైల భ్రమరాంబామల్లికార్జునస్వామి పునరుద్ధరణ నిధికి నేడు ఆంధ్ర పత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు:

హైదరాబాద్ నియో మైనూర్ కేఫ్ ప్రొప్రైటరు శ్రీ వి. సీతారామరావు ద్వారా:—

అంధవరపు తవిటయ్య, శ్రీకాకుళం	101–00
టి. రామకాశవ, శ్రీకాకుళం రు. 5; వి. వేణుగోపాలరావు, శ్రీకాకుళం రు 5; జి. వెంకట్రావు, శ్రీకాకుళం రు 2; నియో మైనూర్ కేఫ్ విశాఖం రు 3; డి. ఎల్. నారాయణ, మద్రాసు 2; వి. ఎస్. శాస్త్రి, విజయవాడ 10; రాధారావు నాయక్, ఉడిపి 3.	
వి. వి. ఆర్. శర్మద్వారా-శ్రీ పిక్కిన వెంకటరత్నం (ఎం.ఎల్.సి)	101–00
రావిపెట్టు అగ్రహారం, మద్రాసు 1:- ఉప్పుగుండూరి వెంకటేశ్వరరావు ద్వారా వసూళ్లు:	
శ్రీ శ్రీ మేళ్ల చెర్వు వారసింహయ్య జ్ఞాపకార్థ - ఆయన కుమారుడు సీతారామయ్య రు. 5-05; బరూరు కోటేశ్వరశర్మ 2-02; బరూరు మానాతుమ్మ 1-01; మేళ్ళ చెర్వు బసవయ్య 1-01; మేళ్ల చెర్వు అక్కంభొట్లు 2; నిమ్మగడ్డ సుబ్రహ్మణ్యం 2-01; నిమ్మగడ్డ సుబ్బారావు 1; నిమ్మగడ్డ సత్యనారాయణ 1; శ్రీనివాసుల వెంకటసుబ్బయ్య 1; ఒగిరాల వెంకటేశ్వర్లు 1; బుర్రా శివరామయ్య 1-11; అంబటిపూడి వెంకట్రాయుడు, ఎదుబాడు 1-54; తల్లా రామయ్య (పర్శకర్త, సీతారామస్వామి ఆలయం) నూబిళ్ళపల్లి 2-25; కర్రా లక్ష్మి	101–00
టి. రామకాశవ, శ్రీకాకుళం రు. 5; వి. వేణుగోపాలరావు, శ్రీకాకుళం రు 5; జి. వెంకట్రావు, శ్రీకాకుళం రు 2; నియో మైనూర్ కేఫ్ విశాఖం రు 3; డి. ఎల్. నారాయణ, మద్రాసు 2; వి. ఎస్. శాస్త్రి, విజయవాడ 10; రాధారావు నాయక్, ఉడిపి 3.	
వి. వి. ఆర్. శర్మద్వారా-శ్రీ పిక్కిన వెంకటరత్నం (ఎం.ఎల్.సి)	101–00
రావిపెట్టు అగ్రహారం, మద్రాసు 1:- ఉప్పుగుండూరి వెంకటేశ్వరరావు ద్వారా వసూళ్లు:	
శ్రీ శ్రీ మేళ్ల చెర్వు వారసింహయ్య జ్ఞాపకార్థ - ఆయన కుమారుడు సీతారామయ్య రు. 5-05; బరూరు కోటేశ్వరశర్మ 2-02; బరూరు మానాతుమ్మ 1-01; మేళ్ళ చెర్వు బసవయ్య 1-01; మేళ్ల చెర్వు అక్కంభొట్లు 2; నిమ్మగడ్డ సుబ్రహ్మణ్యం 2-01; నిమ్మగడ్డ సుబ్బారావు 1; నిమ్మగడ్డ సత్యనారాయణ 1; శ్రీనివాసుల వెంకటసుబ్బయ్య 1; ఒగిరాల వెంకటేశ్వర్లు 1; బుర్రా శివరామయ్య 1-11; అంబటిపూడి వెంకట్రాయుడు, ఎదుబాడు 1-54; తల్లా రామయ్య (పర్శకర్త, సీతారామస్వామి ఆలయం) రావుపేట 2-25; కర్రా లక్ష్మి	101–00
వి. రామచంద్రరావు, కె. అచ్యుతరావు ఎం. జె. టి. రామరాజు, ఎం. వి. జి గుప్తా, ఆర్. యోగి రెడ్డి నాగార్జున సాగర్ -నరసారావుపేట (తిలారు. 1.)	

గమనిక

విరాళములు ఆంధ్రపత్రిక, 7 తంబుచెట్టివీధి, మద్రాసుకు పంపవలెను.

★

కవర్లలో డబ్బుపెట్టి పంపరాదు. అట్లా పంపడము చట్టవిరుద్ధమని గ్రహించవలెను.

నరసింహం, మద్రాసు 1.	3–00
నేటి మొత్తం	257–00
పాత మొత్తం	53,256–91
వెరసి	53,513–91

మొన్నటి విరాళాలు

మొన్న మునియూర్లర్ల ద్వారా అందిన రు. 121–16 లకు వివరాలు:

పి. నాగప్పు, కేరాఫ్ లక్ష్మీనారాయణ రెడ్డి, అడ్వొకేట్, అనంతపురం 51–00
జవాల్కార్ రామచంద్రరావు (ఎల్కూరుగేటు) కర్నూలు 11–00
వి. నరసింగరావు నరసారావుపేట, కె.వి. నరసింహారావు, నరసారావుపేట వెంకయ్య అసిగండ్లపాడు, టి. రామచంద్రారావు అండ్ సన్స్ హిందూపూర్, పి. శేషగిరిరావు కొలయపులంక, కె. వెంకటరత్నం సామ కెర్ (తిలా రు. 5)
ఎం. వి. రత్నం, ఎం. రాధాకృష్ణమూర్తి, ఎం. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, నాగార్జునసాగర్ కెనాల్ - నరసారావుపేట, బండారు రామయ్యశెట్టి కిట్టపురం రావిపాటి రామయ్య సన్నూరుపాడు, రావిపాటి అప్పయ్య సన్నూరుపాడు, పాతనేని లక్ష్మీనరసింహ నారాయణమూర్తి తాడుపుర్రు (తిలా రు. 2)
పి. శ్రీరామమూర్తి ఏగూడురు 1–16, ఎస్. వి. రమణమూర్తి పోంపేటగు 1, పక్కి వెంకట సూర్యకుమారి, పామూల వలస 1, కంచెర్ల మాధవరావు రు, పురు 1, ఎ.ఎస్. రామమూర్తి నరసారావుపేట రు. 1, టి. రామచంద్రరావు, కె. అచ్యుతరావు ఎం. జె. టి. రామరాజు, ఎం. వి. జి గుప్తా, ఆర్. యోగి రెడ్డి నాగార్జున సాగర్ -నరసారావుపేట (తిలారు. 1.)

వికో విరోచన చాక్లెట్ కడుపులో మెలి పట్టదు. అవ్యాగావుండును. అన్ని కొట్లలో దొరుకును.
ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2.

AUTOMOBILE ENGINEERING FOR S.S.L.C'S
డిప్లొమా కోర్సు కొలపరిమితి రెండు యేండ్లు, సర్టిఫికేట్ కోర్సు ఒక ఏడాది. డిప్లొమా కోర్సుకు కనీస విద్యార్హత ఎస్.ఎస్.ఎల్.సి. ఉత్తీర్ణత. సర్టిఫికేటు కోర్సుకు ఎస్.ఎస్.ఎల్.సి.(ప్యాస్ లేక ఫెయిల్) మంచిబీతింగల చక్కని ఉద్యోగాలు. ప్రాస్పెక్టసునకు, దరఖాస్తునకు 85 నయా పై. ప్రిన్సిపాల్, మద్రాసు కాలేజ ఆఫ్ ఇంజనీరింగ్, 97, స్వామి నాయకన్ వీధి, చింతాద్రి పేట, మద్రాసు-2కు వ్రాయవలెను.
పి. జి. బిందు మాధవరావు, బి.ఎస్.సి., బి.ఇ.(ఎం.ఎం.బి.ఇ.(ఇండియా) ప్రిన్సిపాల

కోరుకొండ సైనిక పాఠశాల

రెసిడెంషియల్ పబ్లిక్ స్కూలు

ఆంధ్రప్రదేశ్ నందలి కోరుకొండలో 1962 జనవరినుండి కొత్తగా సైనిక పాఠశాల ప్రారంభింపబడును.

ఈ పాఠశాలయందు విద్యార్థులకు దివ్యమైన విద్యావసతులు, నివాస వసతులు, విద్యావిషయకమైన అదన వ్యాసంగములు, యేర్పాటుచేయబడును. మరియు విద్యార్థుల శీలము వృద్ధిపర్చుకొనుటకు, శారీరపుష్టి వృద్ధిపర్చుకొనుటకు తగిన శిక్షణ యివ్వబడును. విద్యార్థులకు ఇండియన్ స్కూలు సర్టిఫికేటు పరీక్షకు, మరియు నేషనల్ డిఫెన్స్ అకెడమీ, కడెక్ వాన్‌లా ఎంట్రెన్సు పరీక్షకు తర్ఫీదు యివ్వబడును.

9 యేండ్లనుండి 14 యేండ్ల వయస్సుగల బాలురు V వ తరగతినుండి IX తరగతివరకు, 1961 నవంబరు 2, 3 తేదీలలో జరుపబడు ఆల్ ఇండియా ఎంట్రెన్సు పరీక్షయందు ఉత్తీర్ణులైనయెడల, చేర్చుకొనబడుదురు.

దరఖాస్తుఫారములు, ప్రాస్పెక్టస్ కావలసినవారు ప్రిన్సిపాల్, కోరుకొండ సైనిక స్కూలు, C/o, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి వ్రాసి పొందవచ్చును.

పూర్తిఅన్నైన దరఖాస్తుఫారములో భర్తీచేసిన దరఖాస్తులు సైనిక్ స్కూల ప్రిన్సిపాలునకు 1961 అక్టోబరు 18 వ తేదీలోగా చేరవలెను.

ప్రతి దరఖాస్తుతో ప్రిన్సిపాల్ పేరున తీసిన రు. 2/— లు విలువగల క్రాస్డ్ పోస్టల్ ఆర్డరు జతపర్చి పంపవలెను.

DA 61/388

శుభాకాంక్షలు

వివిధ భారతి

శ్రోత లందరికీ శుభాకాంక్షలు
1961 అక్టోబరు 3 వ తేదీనాడు
ఆల్ ఇండియా రేడియో
విచిత సంగీత కార్యక్రమం
వివిధ భారతి తన సేవలో
బదవ సంవత్సరంలో ప్రవేశించబోతోంది.

వివిధ కేంద్రాల కార్యక్రమ వివరాలో
ఆల్ ఇండియా రేడియో ప్రచురించే
ఈ క్రింది కార్యక్రమ సంచికలను చూడండి.
ఆకాశవాణి (అంగ్లము)
సారంగ్ (హిందీ) అవాజ్ (ఉర్దూ)
బేతార్ జగత్ (బెంగాలీ)
సభోవాణి (గుజరాతీ)
వాణి (తెలుగు) వానొలి (తమిళం)
ఆకాశ (అస్సామీ)

D.A-61/390

గాంధిజయంతి సందర్భంగా ఆంధ్రలో 26 కొత్త బ్లాకులు

మొత్తం 20 జిల్లాలలో ఏర్పాటు: ఒక్కొక్కదానికి 18,800 మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 2 గాంధీజయంతి సందర్భమున నేడు ఆంధ్రప్రదేశ్‌లోని 20 జిల్లాలలో 26 పూర్వ విస్తరణ బ్లాకులను ప్రారంభించారు. 17 పూర్వ విస్తరణ బ్లాకులను ప్రథమ దశ బ్లాకులుగా మార్చారు.

ప్రతి బ్లాకుకు ఒక డెవలప్ మెంటు ఆఫీసరు, ఒక విస్తరణ ఉద్యోగిని, అయిదుగురు గ్రామ సేవకులను, పూర్వ విస్తరణబ్లాకుకు నిర్ణీత అంచనాల క్రింద రు 18,800 లు మంజూరుచేసినట్లు పై విడుదలను ప్రణాళిక మంత్రి శ్రీ పిడతలిరంగారెడ్డి తెలియజేశారు.

"రాష్ట్రము అంతా 445 బ్లాకులుగా విభజించబడింది. నేడు ప్రారంభమైన 26 తో కూడా చేర్చి ఇంతవరకు 378 బ్లాకులు ఏర్పాటు అయినవి. అందులో 52 పూర్వవిస్తరణ బ్లాకులుగా 212 ప్రథమదశ బ్లాకులుగా, 110 రెండవ దశ బ్లాకులుగా 4 సర్వార్థ బ్లాకులుగాను వున్నాయి. ఇవాళ ఏర్పడిన 26 బ్లాకులలో 17 ఆంధ్ర ప్రాంతములోను 9 తెలంగాణాలోను వున్నాయి.

మిగిలిన ప్రాంతాలకు పూర్వవిస్తరణ బ్లాకులు.

శ్రీకాకుళం జిల్లా: పి. కశుబ్లం, పేరకముడి రామ, కురుపాం;
విశాఖపట్నం జిల్లా: జోడంబరం;
తూర్పుగోదావరి: భీమవరపల్లి;
పశ్చిమగోదావరి: పెనుగొండ, అచంట;
కృష్ణాజిల్లా: గుడివాడ;
గుంటూరుజిల్లా: నల్లపాడు, అమృతలూరు, పరచూరు;
నెల్లూరుజిల్లా: కోవూరు, తల్లపూడు;
చిత్తూరుజిల్లా: పెనుమూరు;
కడపజిల్లా: రాజంపేట;
అనంతపురం: ధర్మవరం;
కర్నూలుజిల్లా: పాణ్యం;
హైదరాబాద్ జిల్లా: పర్గి;
నల్గొండ జిల్లా: కోదాడు, పెనుగొండ;
మహబూబ్‌నగర్: అద్దకల్లు, కల్వకుర్తి;
కరీంనగర్ జిల్లా: జగిత్యాల;
వరంగల్లు జిల్లా: పాలకుర్తి;
నిజామాబాద్; మోర్తాడ్.

కామెరూన్ ఫెడరల్ రిపబ్లిక్ అవతరణ

జాతిపునర్జన్మ ఎత్తుతున్నదని ఉపాధ్యక్షుని అభిభాషణ

బోవా, అక్టోబరు 1:

ఫ్రెంచి పాలననుంచి స్వాతంత్ర్యం పొందిన కామెరూన్ రిపబ్లిక్కు, బ్రిటిష్ ఆధిపత్యం నుంచి విముక్తమయిన దక్షిణ కామెరూన్స్ కలసి నేడు కామెరూన్ ఫెడరల్ రిపబ్లిక్‌గా అవతరించింది.

రాత్రి 12 గంటలకు శతఘ్నుల ప్రేలుళ్లు, గుడిగంటల గణగణలు, ప్రజల కోలాహలంమధ్య ఆకుపచ్చ, ఎరుపు, పసుపు పచ్చరంగుల కొత్త పతాకం ఎగురవేయబడింది.

[illegible] జర్మనీ వలసగా వుండిన కామెరూన్‌ను 1919 లో బ్రిటన్, ఫ్రాన్సు పంచుకొన్నాయి. ఫ్రెంచివారి అధీనంలో వుంటూ వచ్చిన కామెరూన్ ఇదివరకే స్వతంత్రం పొందింది. బ్రిటిష్ ఆధిపత్యానవున్న భాగం నేడు పూర్తి స్వాతంత్ర్యం పొందింది. ఇదే సమయంలో ఉభయ ప్రాంతాల నాయకుల ఆమోదంపై రెండు ప్రాంతాలూ మళ్ళీ ఏకం అయిపోయాయి.

ఫెడరల్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు శ్రీ జాన్ ఫోన్‌చా ఈ శుభసమయంలో ప్రసంగిస్తూ కామెరూన్ జాతి నేడు పునర్జన్మ ఎత్తుతున్నదనీ ఇది ప్రజలంతా పరమానందం చెందవలసిన సంగతని అన్నారు. ఇకమీదట ప్రజలంతా ఇతోధిక శ్రద్ధాసక్తులతో జీవితాభివృద్ధికి కృషి చేసి, పరిమల్యే సాధనా ప్రయత్నాన్ని విజయవంతం చేయాలన్నారు.

దక్షిణ కామెరూన్స్ కడపటి బ్రిటిష్ కమిషనర్ నిన్నటి ఓడ ఎక్కారు. సరిగా అదే సమయంలో ఫెడరల్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ అహిడో రాజధాని అయిన యావోండీనుంచి విమానంలో వచ్చి ఇక్కడ దిగారు.

తారాసింగ్ దీక్ష విరమణ

శాస్త్రీకృషికి అభినందన

న్యూఢిల్లీ, అక్టోబరు 1: మాస్టర్ తారాసింగ్ దీక్షావిరమణకు పరిష్కారం సాధించేవిషయంలో దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రదర్శించిన ఓర్పు ప్రయత్నాలను శ్రీ జె. పెసింగ్ నేడు ఒక ప్రకటనలో హర్షించారు.

దీక్ష విరమించినందుకు శ్రీ తారాసింగ్‌ను ఆయన అభినందించారు.

ప్రభుత్వవర్గాల్లో సంతృప్తి

మాస్టర్ తారాసింగ్ నిరశనదీక్ష విరమించారన్న వార్త న్యూఢిల్లీలోని ప్రభుత్వవర్గాలలో ఎంతో సంతృప్తిని కలిగించింది.

ఈ విషయంలో అన్నిదిశలలోనూ ప్రభుత్వం సానుభూతితోకూడిన దృఢవైఖరి నవలంభించటాన్ని సర్వేసర్వత్రా అభినందిస్తున్నారు. పరిష్కారసాధనలో దేశీయాంగమంత్రి నిర్వహించిన పాత్రను ముఖ్యంగా సిక్కు నాయకులు ప్రశంసిస్తున్నారు.

ఆగస్టు 15 న శ్రీ తారాసింగ్ దీక్ష ప్రారంభించిన నాటినుండి దాదాపు ప్రతిరోజూ శ్రీ శాస్త్రి చాల ప్రొద్దుపోయేవరకూ మధ్యవర్తులతో మంతనాలు జరుపుతూనే వచ్చారు. అస్సాం భాషాసమస్య విషయంలో విజయం సాధించిన శ్రీ శాస్త్రి కిది రెండవ ఘన విజయమని పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రభుత్వం నేడు విడుదల చేసిన ప్రకటన పార్లమెంటులో ప్రధాని వివరించిన వైఖరికి పూర్తిగా అనుగుణంగా ఉందనీ, పంజాబీసుబా సమస్యను ఉన్నతాధికార సంఘానికి నివేదించే ప్రస్తావన ప్రకటనలో లేదనీ ఒకవేళ ఏ రూపంలో అయినా ఆ ప్రస్తావన వస్తే దానిని విచారించి వచ్చాలేదా అనే విషయం ఉన్నతాధికార సంఘమే నిర్ణయించుకోవచ్చనీ పరిశీలకులు భావిస్తున్నారు.

ఉన్నతాధికార సంఘంలో ఉండే వ్యక్తుల పేర్లు మరో రెండువారాలవరకు ప్రకటించక పోవచ్చని తెలుస్తున్నది. ఉన్నతాధికార సంఘ సభ్యుల నియామకం ప్రభుత్వపు ప్రత్యేక హక్కు అని ప్రభుత్వం పర్చుల సందర్భంలో ఆకాలీ ప్రతినిధులకు ముఖ్యవర్తులకు వివరించింది.

రాజగోపాలాచారి హర్షం

మద్రాస్, అక్టోబరు 1: శ్రీ తారాసింగ్ దీక్షా విరమణ వార్తవిని స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ రాజగోపాలాచారి ఈవార్తవిని సంతోషించాలని పక్షాల పడుతున్న లక్షలాది ప్రజానీకంలో నేనుఒకడిని. ఇంతకాలం అనుభవించిన కష్టం తీరుగా త్రిపుఫలితాన్ని ఇవ్వగలదనిఆశిస్తున్నాను'అనిఅన్నారు.

భారత-పాకిస్తాన్ సరిహద్దు స్థంభాలు

కొన్ని వరదల్లో కొట్టుకు పోయినట్లు వెల్లడి

అమృత్‌సర్, సెప్టెంబరు 29: అమృత్‌సర్, గుర్‌దాస్‌పూర్ జిల్లాలోని భారత-పాకిస్తాన్ సరిహద్దులో, 50 మైళ్ళ పొడుగువావున్న సరిహద్దు స్థంభాలు ఇటీవలి రావీనది వరదల్లో కొట్టుకొనిపోయాయని నేడక్కడ అధికారపూర్వకంగా వెల్లడయ్యింది.

తిరిగి సరిహద్దును నిర్ణయించి, స్థంభాలను నాటడానికి ఇరుదేశాల సభ్యులతో పరిశీలక వర్గాలను ఏర్పాటు చేయటానికి భారత-పాకిస్తాన్ అధికారులు పరస్పరం అంగీకరించారు.

తెలంగాణా మిగులునుండి ఉస్మానియాకు 3 కోట్లు సాయం

ప్రభుత్వం అనుమతి: పట్టుభద్రుల సంఘం లాటరీకి ముఖ్యమంత్రి ప్రారంభం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 21 తెలంగాణా ప్రాంతీయశాసనసభ్యులు కొత్త సవరించి తెలంగాణా మిగుళ్లనుండి మూడుకోట్ల రూపాయలను ఉస్మానియా విశ్వవిద్యాలయం భోంజేసన్ నిధికి కేటాయించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అంగీకరించినట్లు నిన్న సాయంత్రము ప్రదర్శన మంటపములో ఉస్మానియా పట్టభద్రుల సంఘంవారి పదిలక్షలరూపాయల లాటరీని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య చెప్పారు.

సాధారణముగా లాటరీ అంటే ఇష్టంలేకపోయినా లాటరీ లక్ష్యము ఉదాత్తమైనందునూ, సామ్యవిద్యాభివృద్ధికి వినియోగము కానున్నందునను ఈ సందర్భమున ప్రత్యేకముగా లాంగవలసివచ్చిందని ముఖ్యమంత్రిఅన్నారు.

లాటరీద్వారా లభించే సొమ్ములో రు 5 లక్షలను విశ్వవిద్యాలయం భోంజేసన్ నిధికి ప్రత్యేకించివందుకు సంఘం అభినందించారు. ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఎస్. రెడ్డి పర్యవేక్షణక్రింద విశ్వవిద్యాలయం దినదినాభివృద్ధి కావలదని ఆశిస్తున్నామన్నారు.

ప్రారంభములో పట్టభద్రులసంఘం అధ్యక్షుడు శ్రీ గోపాలరావు ఎల్బోటే స్వాగతోపన్యాసములో 22 సంవత్సరాలనుంచిసంఘం విద్యాభ్యాసము చేస్తున్న కృషిని వివరించారు. లాటరీ ద్వారా 15 లక్షలు సంపాదించి ఖర్చులు పోగా మిగిలిన మొత్తమునుండి రు 5 లక్షలను విశ్వవిద్యాలయమునకు మరో 5 లక్షలను విశ్వవిద్యాలయమహిళాకళాశాలకుపాలీటెక్నిక్‌కు ఇవ్వదలచామని చెప్పారు.

శ్రీ డి. ఎస్. రెడ్డి అధ్యక్షోపన్యాసములో పట్టభద్రులసంఘం నిర్వహించనున్న ప్రదర్శనంలో విశ్వవిద్యాలయం పాల్గొంటుందని ప్రకటించారు.

శ్రీ ఎ. సీతారామరెడ్డి వందన సమర్పణచేశారు. ముఖ్యమంత్రి మొదట ఒక టిక్కెట్టు తీసుకున్నారు. ఆ తరువాత [illegible]

భారత్‌లో రేడియో ధార్మికశక్తి వృద్ధి

అయితే ప్రమాదం లేదని ప్రకటన

బొంబాయి, సెప్టెంబరు 30: భారత్‌లో రేడియో ధార్మికశక్తి ప్రమాణం చాలా హెచ్చినదని, అయితే ఏ ప్రాంతి ప్రజలకైనా కీడు కలిగించే ప్రమాణంలో హెచ్చిపోయే అది చాలా తక్కువని కేంద్ర ప్రభుత్వపు అణుశక్తి సంఘం నేడొక్కడ ఒక ప్రకటనలోనే తెల్పిన్నది. దాతావరణంలో ప్రమాణకర ప్రమాణానికి మూడు మూడు సార్లు వరకులు మాత్రమే యిప్పుడు వున్నట్లు వల్లడయిందని తెలియజేసింది.

అణ్వాయుధ పరీక్షల నిరసనదినం

పెక్కుమంది ప్రతిపక్ష సంఘాలు, కార్మిక సంఘాలు, పంచు సేవకులు నేడు సంయుక్తంగా ఒక ప్రదర్శన చేస్తూ అక్టోబర్ రెండవ తేదీన అణ్వాయుధ పరీక్షల నిరసన దినోత్సవం జరుపవలసిందని ప్రజలను కోరారు.

అగ్గిపెట్టెలపై సుంకం తగ్గింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: కుటీర పరిశ్రమగావున్న అగ్గిపుల్లల పరిశ్రమకు వెదురువాడకం ప్రోత్సహించే నిమిత్తం ప్రతి 144 పెట్టెలపై 25 న.పై. సుంకం తగ్గించాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఇది 50 పుల్లలు వుండే పెట్టెలకు వర్తిస్తుంది. అలాగే 40 పుల్లలు వుండెలా పెట్టెలకు గ్రోసుకు 20 న.పై. తగ్గించారు.

హిరోషిమపై అణుబాంబువల్ల ఏటా 2000 మంది మృతి

అంతర్జాతీయ వైద్యసమ్మేళనంలో జపాన్ శాస్త్రవేత్త విశదీకరణ

పెంటో విల్లాంటే (ఇటలీ), అక్టోబరు 1: హిరోషిమాలో 16 ఎండ్ల క్రితం వేసిన అణుబాంబు ప్రభవించిన అణుధూళి ప్రభావంవల్ల ఇంకా అక్కడ ఏటాదాదా 2000 మంది మరణిస్తున్నట్లు టోక్యోలోని ప్రజారోగ్య పరిశోధనశాల సంచాలకుడు డాక్టర్ అకిమాటో ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ వైద్య సమ్మేళనంలో తెలియజేశారు.

హిరోషిమాపై అణుబాంబును వేసినప్పుడు అక్కడికి కిలోమీటర్ల దూరంలో వుండినవారు 95 వేలమంది మృత్యువాతం నుంచి తప్పించుకోగల్గారు, కాని క్రమేణా అణువు ధూళి ప్రభావంవల్ల నే మరణిస్తూ వున్నారు. ఇటీవలనే కొద్ది సంవత్సరాలుగా ఈ మరణాలసంఖ్య కొంచెం హెచ్చుమటం పట్టింది. కాని పన్నెండుకల్ల మాత్రా పాట్లలోనూ పుట్టకురుపులు పడటం ఏమంత తగ్గలేదు. ఆ అణుధూళి ప్రభావంపోకపోవ యువతులలో అనేకమంది వింత, విపరీత ఆకారాలు గల శిశువులను ప్రసవించారు. ఈ వైపరీత్యాలు దినదినమూ ఎక్కువవుతూ వుండటంవల్ల, అణుధూళి ప్రభావ పర్యవసానాల సందర్భంలో నికరమైన లెక్కలుతీయటం సాధ్యంకాలేదు. అని వార్సా ఆకిటో అన్నారు.

నిడివి కొలతకు మెట్రిక్ పద్ధతి

ఈనెలనుంచీ అమలు: కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 1: నేటినుంచీ దేశమంతటా మెట్రిక్ నిడివి కొలతలు అమలులో పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయి.

ఈ కొత్త కొలమానంలో ప్రాథమిక ఒక మీటరు. ఇది గజంకంటే సుమారు 8 అంగుళాలు ఎక్కువ నిడివి వుంటుంది. వెయ్యిమీటర్లు ఒక కిలోమీటరు.

ప్రస్తుతపు గజాల కొలమానం 1962 అక్టోబరు 1 వరకూ చట్టబద్ధమైనదిగా అమలులో వుంటుంది. ఆ తర్వాత అది చట్టవిరుద్ధమవుతుంది.

మీటర్ల నిడివి కొలమానం కొన్ని నిర్దిష్ట పరిశీలనలలో 1958 అక్టోబరు నుంచీ వాడుకలోకి వచ్చింది. బట్టల మిల్లులు తానుల నిడివిని మీటర్లలో పేర్కొనటం, ధరలు మీటర్ల లెక్కలో నిర్ణయించటం అప్పుడే జరుగుతోంది కూడా.



భారతదేశపు పొగాకు వ్యవసాయదారులకు

లోగడ సంవత్సరములలో మేము వ్యవసాయదారులకు బ్యారను పొగాకును యుక్తముకాని (పనికిరాని) భూములలో అనగా పల్లపుభూములు, చెఱువు గర్భములు, చవిటి భూములు, మాగాణి (పూడ్పు) భూములలో పండించకూడదని అనేక పర్యాయములు హెచ్చరించియేయున్నాము.

యుక్తముకాని (పనికిరాని) భూములలో పండించిన పొగాకు తొందరగా రంగును కోల్పోవుటయేగాక కాల్పు నాణ్యతగూడ హీనముగా వుండును. ఇటువంటి పొగాకు మా దేశీయ విదేశీయ ఖాతాదారులకు అవసరము లేదు.

యుక్తముకాని (పనికిరాని) భూములలో బ్యారను పొగాకు పండించకూడదను విషయము వ్యక్తముచేయుటపుగాను గత సంవత్సరముల కొనుగోలులో ప్రత్యేకతను చూపించుచు ప్రయత్నము చేసినాము. కొంతమంది వ్యవసాయదారులు అట్టి పొగాకును విడుదల చేసికొనుటకు మంచి పొగాకుతో కలిపి అమ్మజూపుట గూడ గమనించియున్నాము.

రాబోవు సీజనులో యుక్తముకాని (పనికిరాని) పొగాకును కొనకుండుటకై కొనుగోలులో ప్రత్యేకశ్రద్ధ తీసుకొనబడును. అట్టి పొగాకు కలసియున్నదని అనుమానము తోచినను అటువంటి బేళ్ళను త్రిప్పివేయుదుము.

రైతుల మేలుకొరకే బ్యారను పొగాకును పల్లపు భూములలోను, చెరువు గర్భములలోను, చవిటి నేలలోను, మాగాణి భూములలోను పండించవద్దని మేము గట్టిగా నొక్కి చెప్పుచున్నాము.

ఆంధ్రదేశపు పొగాకు రైతులకు తోడ్పడుచున్న

ఇండియన్ లీఫ్ టుబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

వారిచే ప్రచురింపబడినది.

నాణ్యమే లాభము — నాణ్యమునే సాధింపుడు

DVT H.T. 4950

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ భాద్రపద బ॥ నవమి 1961 సం॥ అక్టోబరు 3 మంగళవారం మం॥ నవమి 10-41 పు॥ తదు॥ వ॥ 8-28; సా॥ పర్వం 5-27 ల 7-16 కు॥

బ॥ దశమి అక్టోబరు 4 బుధవారం మం॥ దశమి వ॥ 1-14; పుష్యమి॥ వ॥ 11-29 పర్వం రా॥ 1-57 ల 3-46 కు॥



ఆంధ్రపత్రిక

ఒకరులేయని దొరలించిన
నరవర యధ్రిడుము తన మనంబున నగు దా
వారులకు నవి సేయుచునికి
పరాయణము నరకధర్మపథముం తెల్లన్.
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ భాద్రపద బ॥ నవమి
మంగళవారం

దీక్షా విరమణ

పంజాబీ సుబా కోసం సిక్కులకు జరుగుతున్నవని తాము భావిస్తున్న అన్యాయాల తొలగింపు కోసం మాస్టర్ తారాసింగ్ పూనిన ప్రాయోపవేశం 48 రోజుల అనంతరం సమాప్తమైంది. ఈ 48 రోజులుగా ఆయనచేత దీక్ష మాన్పించడానికి బహు ప్రయత్నాలు జరిగాయి. కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, పాటియాలామహారాజా, శ్రీ మాళీచంద్ర శర్మ, సర్దార్ శ్రీ హర్దిత్ సింగ్ మల్లిక్ మొదలైన ప్రముఖులు ఇందుకోసం తీవ్రకృషి చేశారు. అయితే, ఏదో ఒక చిక్కు వల్ల అవి ఫలించలేదు. ఇట్లా ఈ ప్రయత్నాలు విఫలం కావడం - ఇట్లా ఈ వ్యవహారం తేలకుండా వచ్చింది. ఆఖరికి ఇరువర్గాలకు, తగు సమాధానం కుదిరినందువల్ల, ఇప్పుడు ఇది ఫలించింది. మాస్టర్ తారాసింగ్ దీక్ష విరమించారు.

మాస్టర్ తారాసింగ్ ప్రాయోపవేశం దేశాన్ని ఏమి, దేశ నాయకులను ఏమి ఎంతగా కలవరపెట్టిందో ప్రధానమంత్రి ఢిల్లీలో జాతీయ ఐక్యతా సమావేశంలో చక్కగా వివరించారు. "మేమంతా మాస్టర్ తారాసింగ్ ప్రాయోపవేశదీక్షను విరమించాలనే కోరుతూ వచ్చాము. అందుకు బహుకారణాలు వున్నాయి. అవి వ్యక్తిగతమైనవి; అంతకన్న విశాలమైనవి కూడా. ఇందులో ఎవరిది ధర్మము ఎవరిదికాదు అన్నది ప్రధానంకాదు. ఇందువల్ల పెద్ద పెద్ద సంఘాలమధ్య రవరవలు పెరిగే అవకాశంవుంది, ఉద్రేకాలు పెరిగే భయం వుంది. అట్లా ఏర్పడే విపరీతభావం త్వరలో సద్దుకోనుకూడా సద్దుకోదు" అన్నారు. అనగా మాస్టర్ తారాసింగ్ ప్రాయోపవేశాన్ని వదలక, మరణంవరకు సాగించిన పక్షంలో దేశం ఎదుర్కొనవలసివచ్చే విపరీతపరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం ఒకవిధంగా అకాలీ నాయకుని కోరికను మన్నించవలసి వచ్చింది. లేకపోతే ఈ తగాదాకు అంతు వుండదు.

ఇప్పుడు మాస్టర్ తారాసింగ్‌తోపాటు యోగిరాజ్ సూర్యచేన్ కూడా దీక్షా విరమణం చేశారు. ఈ దీక్షను సహించడంలో ఈ ఇద్దరి నిజాయితీని శంకించవలసిన అవసరం లేదు. ఇప్పుడు ఈ ఇద్దరి దీక్షా విరమణం వల్ల పంజాబుకు, తద్వారా దేశానికి మేలు జరుగుతుందనే ఆశిస్తున్నాము.

జరుగుతుందు అన్న మాటలను ముందే వాడటానికి ఆమోదించినట్లయితే, పరిస్థితి ఇప్పటికన్నా ఎంతో మెరుగుగా పరిణమించి వుండేది.

అయితే, ఇక్కడ ఆత్మగౌరవాలు, అభిమానాలు పనిచేయడంవల్ల జరగవలసిన పని ముందుగా జరగలేదు. ఇప్పుడు కూడా జరిగింది అనుకోడానికి అవకాశం కన్పించడంలేదు. ఎందుచేతనంటే ఈ ఉన్నతాధికారసంఘం నియామకాన్ని గూర్చిన ప్రకటన వుండవలసినంత విస్పష్టంగాలేదు. అందువల్ల తర్వాత దానికి అర్థాలు చెప్పడం విషయంలో తేడాలువచ్చి పరిస్థితులు విషమించవచ్చు. ఇందుకు అస్కారం వ్యవహారాన్ని ఒక ఉదాహరణగా చూపించవచ్చు. కాబట్టి, ఇప్పుడు కుదిరిన ఈ ఒప్పందాన్ని, ఇచ్చిన హామీలను "లీగల్" పద్ధతిలోగాక "మామూలు" విధంగా వ్యాఖ్యానించుకొని, అమలు జరుపుకొన్నప్పుడు సత్ఫలితం కల్గుతుంది.

ఇప్పుడు ఇటు ప్రభుత్వము, అటు మాస్టర్ తారాసింగ్, ఆయన అనుయాయులు కూడా ఇట్టి ఎరుకతో వున్నట్లే వారి వారి మాటలనుబట్టి వ్యక్తం అవుతున్నది. ప్రభుత్వం నియమించబోయే ఉన్నతాధికార సంఘం "పంజాబీ" సుబా వ్యవహారాన్ని గురించి పరిశీలిస్తుందనే మాస్టర్ తారాసింగ్ వర్గీయులు భావిస్తున్నారు. ప్రభుత్వం తరఫున శ్రీ శాస్త్రికూడా "మాస్టర్ తారాసింగ్ దీక్షావిరమణం అన్ని సమస్యలను తాపీగా పరిష్కరించుకోవడానికి మార్గాన్ని కల్పిస్తుంది" అంటున్నారు. ప్రధానమంత్రి కూడా, హిందూ-సిక్కు సయోధ్య అనేది లేకుండా పంజాబులో శాంతి లేదంటున్నారు. కాబట్టి ఇప్పుడు ప్రభుత్వం నియమించబోతున్న ఉన్నతాధికారసంఘం అటు సిక్కులకు, ఇటు హిందువులకు బాధ కల్గని విధంగా, అందరికి సంతృప్తిని చేకూర్చే విధంగా వ్యవహరించవలసి వుంటుంది. అంటే ప్రభుత్వం పంజాబులోని అన్ని వర్గాల విశ్వాసానికి గురి అయ్యే పెద్దలను ఈ సంఘంలో సభ్యులనుగా నియమించవలసి వుంటుంది.

అంతేగాక, ఈ సంఘం పరిశీలనాంశాలు ఏమిటో కూడా స్పష్టంగా వుండాలి. పంజాబీ సుబా సాధ్యమేనా సాధ్యంకాదో ఈ సంఘం పరిశీలించడం వల్ల వచ్చేనష్టం ఏమీ లేదు. ఒకవేళ అది, ఆ సంఘపు దృష్టిలో సాధ్యం కాని పక్షంలో పంజాబులో సిక్కులు, హిందువులు హక్కులను రక్షించడానికి ఎటువంటి ఏర్పాట్లు చేస్తే బాగుంటుందో కూడా సిఫార్సు చేయవలసిందిగా ఈ సంఘాన్ని కోరడం మంచిది. అన్నింటికంటే ముఖ్యమైంది, ఈ సంఘంచేసే సిఫార్సులను అటు సిక్కులు, ఇటు ప్రభుత్వము కూడా అరమరికలు లేకుండా ఆమోదించే ఏర్పాటు వుండాలి. లేకపోతే ఈ తగాదాకు అంతు వుండదు.

ప్రభుత్వం ఇప్పుడు చేసిన ఈ పనిని ముందే చేసివున్నట్లయితే ఈ దీక్ష ఇంతకాలం కొనసాగి వుండేదికాదు. ఇప్పుడు ఉన్నతాధికార సంఘాన్ని గురించి చేసిన ప్రకటనలో వాడిన "మరియు ఇతరమైన కష్టనిష్ఠురాలను గూర్చికూడా విచారణ" అనే మాటలు ఈ సంఘం పరిధిని విస్తృతపరచి, ఆ సంఘం ఎదుట అనేక సమస్యలు రావడానికి అవకాశం కల్గిస్తాయి. 10 వేల ఎకరాలకు 6 వేల ఎకరాలలో పరుగునగ చేశారు. కాని గింజ మొలకెత్త లేదు. వర్షాలు లేకపోవడం, దీనికి కారణం.

కాల్వనీటి క్రింద 1500 ఎకరాలలో వరి వేశారు. కాని గోస్తనిలో నీరు లేదు. గత 12 రింద్లనుంచి సుమారు 100 చెరువుల స్థితి అధ్వాన్నంగా వున్నది. తాటి పొగ్రగు పెద్ద చెరువుకు నీరు అందటంలేదు. మద్యవలస, పోలిపల్లి, కొల్వలలో నీరులేదు.

63 ఏప్రిల్ వరకూ సమితికి తాత్కాలిక కార్యదర్శి నియామకం

రష్యా సమ్మతి: ఉపకార్యదర్శులకు వీటో అధికారం అక్కరలేదని వివరణ

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 2:

వీటోఅధికారంలేని ముగ్గురు ఉపకార్యదర్శుల సహకారంతో సమితి కార్యకలాపాలు నిర్వహించేందుకు 1963 ఏప్రిల్ వరకు ఒకరిని తాత్కాలిక ప్రధానాధికారి (ప్రధాన కార్యదర్శి)గా నియమించవచ్చని రష్యా కొత్త ప్రతిపాదన చేసింది. ఈ ప్రతిపాదనను రష్యన్ ప్రతినిధివర్గంవారు గతరాత్రి ప్రకటించారు. అందులో ఇలా ఉన్నది:

"అన్యోన్య సహకారభావంతో కృషిచేయవలసిందిగా అణ్యరాజ్యవర్గపు యూనికి భద్రతామండలి, సర్వప్రతినిధి సభ విజ్ఞప్తి చేయాలి.

తాత్కాలిక ప్రధాన కార్యదర్శికి సహాయంగావుండే ఈ ముగ్గురు ఉపకార్యదర్శులలో ఎవ్వరికైనా వీటోను ఉపయోగించే అధికారం ఉండాలన్న భావం తమకు లేదని రష్యా ప్రతినిధివర్గం స్పష్టపరచింది. అయితే ప్రధానాధికారి తమకు, ఉపకార్యదర్శులకు సమ్మతమైనందున సహకారం తప్పక ఉండేట్లు చూడాలి. సచివాలయ కార్యకలాపాలకు సంబంధించిన పెద్ద సమస్యలపై వారితో పరస్పర అంగీకారంను తప్పక సాధించ చూడాలి.

వీటో ఉపయోగించబడుతుందనే నాటిలు ప్రజాభిప్రాయాన్ని పెడదారిని పట్టించేందు కుద్దేశించినవే.

నిరీక్షకాలంవరకు, అనగా 1963 ఏప్రిల్ వరకు. సచివాలయాన్ని నిర్వహించేందుకు— భద్రతామండలి నిఘార్సుపై "తాత్కాలిక ప్రధానాధికారిని" సర్వ ప్రతినిధిసభ ఆహ్వానిస్తుంది.

రష్యా ప్రతినిధివర్గం వివరించిన అభిప్రాయాలు-కొద్ది రోజులక్రితం పాశ్చాత్యులకు తెలిపిన సమితి ప్రతినిధులకు "సచివాలయ తాత్కాలిక నిర్వహణ"పై రష్యా అందజేసిన "సామరస్యపూర్వక ప్రతిపాదనకు" ప్రాతిపదికలయ్యాయి. రష్యా పథకం సారాంశాన్ని పాశ్చాత్య ప్రతినిధులు గతవారం తెలియజేశారు. అయితే యీ ప్రకటనలో యింకా ఎక్కువ వివరాలున్నవి. శ్రీ హామర్షెల్డ్ ద్వితీయ పంచవర్ష పదవీకాలం ముగిసేవరకు-అనగా 1963 ఏప్రిల్ వరకు సచివాలయ తాత్కాలిక నిర్వహణకు రష్యన్లు అంగీకరించి నిష్పక్షపాతులున్నారనడానికి

అంతకుముందు సచివాలయానికి ముగ్గురు కార్యదర్శులుండేట్లు చేయడానికి తమ "త్రయోకా" పథకాన్ని అమలు జరుపాలని రష్యా పట్టుబట్టుతూ వుండేది.

నారాయణబాబు మృతి

ప్రముఖ కవి

మద్రాసు, అక్టోబరు 2: ఆంధ్ర సాహిత్యంలో అభివాస్తవిక కవిత్వాన్ని ప్రవేశపెట్టిన ప్రముఖులలో ఒకరైన శ్రీ శ్రీరంగం నారాయణబాబు ఈ ఉదయం 7 గంటలకు రాయపేట ఆస్పత్రిలో చనిపోయారు.

శ్రీ నారాయణబాబు అతి నవ్యకవితా రీతులలో బొమ్మలను పెక్కడంలో నేర్పరి. మంచిగడుసరి. 1906 మే 17 న విజయనగరంలో జన్మించారు. బాల్యం నుంచీ నాటకాలలో వేషాలు వేసేవారు. సంగీతశాస్త్రములో పరిచయంవుంది. శ్రీశ్రీ తో కలిసి విశాఖపట్నంలో కవితాసమితిని నిర్వహించారు. తొలుత ప్రబంధరచన, భావకవితా రచన, పిమ్మట విప్లవ కవిత్వము వ్రాస్తూ అంధ్రదేశ కవితా ఉద్యమాలతో సంబంధము వుండేది. కొంతకాలం విజయనగరం రచయితల సంఘాధ్యక్షులుగా పనిచేశారు. 'కపాల మోక్షం, కిటికీలో దీపం, ఊరవతల, గడ్డిపరక, పందుగవాడు, తెనుగురాత్రి, ఏమంది. మూకాంభం' వీరి రచనలలో ప్రముఖమైనవి. సంపంగితోట (కాపోనాటకాను హాదము) కథానికలు వ్రాశారు. సాహిత్య విమర్శలు, రేడియో ప్రసంగాలు చేసేవారు. శ్రీ నారాయణబాబు 'భక్తకబీర్' సినిమాలో నటించారు.

నేటి మధ్యాహ్నం కృష్ణాంపేట శ్మశానంలో అంత్యక్రియలు జరిగాయి. శ్రీ శ్రీ, ఆరుద్ర, కృష్ణంరాజు, తదితరమిత్రులు హాజరైనారు.

'కలతలు మరచి దేశసేవకు కంకణబద్ధులవాలి'

కాంగ్రెస్ వాదులకు శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

చెంగుమూరు, అక్టోబరు 1: కాంగ్రెసు వాదులు స్వల్ప కలహాలతో కాలాన్ని వ్యర్థం చేయకూడదని, దేశాభివృద్ధికి కంకణం కట్టుకోవాలని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ చెంగుమూరు జిల్లాకాంగ్రెసు సంఘం వారికి అధ్యర్థనా ఏర్పాటుచేసిన రాజకీయ సహపంక్తి భోజనం సందర్భంగా విజ్ఞప్తిచేశారు.

మైసూరులో కాంగ్రెసు అంటే [illegible] అధ్యర్థులు లుగా నిర్ణయించాలని, కాంగ్రెసు అధ్యక్షుడు తీర్మానమును ప్రతిపాదించి ఏకగ్రీవము తీర్మానమును ఆమోదించిన అనంతరం ఉపన్యాసాలను చేయవలసిందిగా కోరారు.

శ్రీయుతులు నరసింహాచారి (కాంగ్రెసు) సలాహుద్దీన్ (మజ్లిస్) సత్యనారాయణశాస్త్రి (కాంగ్రెసు) పంషుద్దీన్ (మజ్లిస్) శ్రీ హామర్షెల్డు సేవనుస్తుతిస్తూ, విషాద పరిస్థితులలో మరణించినందుకు సంతాపము తెలిపారు.

రెండు నిమిషాలు మౌనము పాటించి సమావేశము వాయిదా పడింది.

ఘనా - బ్రిటన్ సంబంధాలు

సుక్రుమాతో సంభాషణలకై అక్రాకు శాండీస్ పయనం

లండన్, అక్టోబర్ 2: ఘనా బ్రిటన్‌ల సంబంధ బాంధవ్యాలలో ఇటీవల కనిపించిన పొరపొచ్చాలను చక్కబరుచు [illegible] ప్రధాని శ్రీ డంకన్ శాండీస్ రాత్రి బయలుదేరి ఘనా వెళ్లారు. అక్కడ శ్రీ శాండీస్ ఘనా అధ్యక్షుడు శ్రీ సుక్రుమాతో కొన్ని రోజులపాటు సమాలోచనలు జరుపుతారు.

ఇక్కడ బయలుదేరేముందు శ్రీ శాండీస్ ఇట్లా అన్నారు: 'ఇటీవల ఈ రెండు దేశాల సంబంధ బాంధవ్యాలు ఉండవలసిన తీరుగా వుండటం లేదనేది తెలిసిందే. అందుచేత 'ఘనా వచ్చి మీతో అరమరికలు లేకుండా మాట్లాడదలచుకొన్నానని' శ్రీ సుక్రుమాకు సూచించాను. ఆయన వెంటనే అందుకు అంగీకరించారు. మా ముఖాముఖీ సంప్రతింపులవల్ల పరిస్థితి కొంత చక్కబడగలదని ఆశిస్తున్నాను.

కార్పొరేషన్ కాంగ్రెస్ కార్యవర్గం

పి. సి. సి. అధ్యక్షుని సలహాపై ఎన్నికవాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 1: మునిసిపల్ కాంగ్రెసుపార్టీ శుక్రవారం నాడు గాంధీ భవన్‌లో సమావేశమైనప్పుడు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని సలహాపై కార్యక్రమం ఏమీ నిర్ణయించకుండా వాయిదాపడింది. సమావేశానికి పార్టీ నాయకుడు శ్రీ యం. ఆర్. పామారావు అధ్యక్షత వహించారు.

పార్టీ కార్య నిర్వాహకుల ఎన్నికను అక్టోబరు మూడవ వారానికి వాయిదా వేయవలసిందిగా శ్రీ పామారావుకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప సూచించినట్లు తెలుస్తున్నది.

అందువలన ఆరోజున పార్టీ హామర్షెల్డ్ స్మృతి సంతాపము తెలుపుతూ తీర్మానించడము మినహా ఇతర కార్యక్రమమేమీ నిర్వహించకుండా వాయిదా పడింది.

తూర్పు జర్మనీ జైళ్ళలో రాజకీయ ఖైదీల యాతనలు

తూర్పు జర్మనీలోని తీరప్రాంత పట్టణం రోస్టాక్ లో పీర్ గ్రీడి ఎలీ సంపాదకులుగా పనిచేశారు. విజ్ఞాన పత్రికల్లో అప్పుడప్పుడు వ్యాసాలు వ్రాసేవారు. 1949 లో ఈయనను పట్టుకు ఆరోపణలపై అరెస్టుచేసి 25 ఏండ్ల శిక్ష విధించారు. తిరువాతి బాధ్యత 11 ఏండ్లకు తగ్గించారు. ఈ శిక్ష పూర్తిగా అనుభవించాక, విడుదలకాగానే, పశ్చిమబెర్లిన్‌కు పారిపోయారు.

ఈ వ్యాసంలో రచయిత తూర్పుజర్మన్ జైలులో రాజకీయ ఖైదీల అవస్థలు వివరించారు. రాజకీయ నేరాలకు సంబంధించబడిన పౌరులను ఎలా వర్గీకరించినదీ తెలిపారు. ఇది అచ్చం హిట్లర్ హయాంలో న్యాయం ఎలా అమలుజరిగేదీ మరొకసారి గుర్తుకు తెస్తున్నది. —సం॥]

తూర్పు జర్మన్ సాంఘిక వ్యవస్థ పూర్తిగా సోవియట్ పద్ధతిలో ఎలా పునర్నిర్మాణం చేయబడిందో న్యాయ విచారణ, నిర్ణయ విధానంకూడా అదే విధంగా మారిపోయాయనం బాల్చింది. కమ్యూనిసు విధానాలకు అడ్డువచ్చిన వన్నీ, అక్షరాలకు ప్రాచీన జర్మన్ న్యాయనిర్ణయ సంప్రదాయాలు పైకితుడిచి పెట్టి పారిపోయారు. రాజకీయ శాసనాలు రూపొందించారు.

పార్టీ కోరికే చట్టం. పార్టీకి అడ్డుగా ఎవ్వరూ రాకూడదు. అది అధికారుకు కుటుంబ హక్కులయినా సరే, రాజ్యాంగ హక్కులైనాసరే. ఇంతకూ తూర్పు జర్మన్ న్యాయశాఖా మంత్రి హిల్డీ బెంజమిన్ ఏమన్నాడో చూడండి.

"మనది పార్టీదృక్పథం. సాంఘిక రాజకీయ వ్యవస్థ మార్పుకు పర్గిపోరాటం తప్పదు. కనుక న్యాయనిర్వహణలో కూడా ఇందుకనుగుణంగా వ్యవహరించాలి. అంటే న్యాయమూర్తి అనేవాడు ముద్దాయిని, అతడి న్యాయవాదిని, పబ్లిక్ ప్రాసిక్యూటరును, ఒకే దృష్టితో చూడరాదు. పర్గిపోరాటప్రాతిపదికపైనే ముద్దాయి నేరాలను నిర్ణయిస్తాం.

ఇక పేరే చెప్పాల్సిన పనేమున్నది! తూర్పు జర్మన్ ప్రజలు ఈనాడు వనకటి హిట్లర్ హయాంనాటి పాట్లు పడుతున్నారంటే కల్పన కాదుగదా!

న్యాయపాలనలో దారుణమైన కౌశిత్యాన్ని తూర్పు జర్మనీలోని 160 లక్షలమంది ఈనాడు చవిచూస్తున్నారు. ప్రతివాడూ వణికిపోతున్నాడు. తనమీద ఎవరు విశ్వాసాన్ని చేస్తున్నారో, తనను గురించి ఏం సమాచారం అందిస్తున్నారోనని! ఇదంతా "మానవత్వం, సౌభ్రాతృత్వం, మైత్రి" అని వ్రాయబడివున్న పతాకచాయనే సుమండీ!

1949 వరకు రాజకీయ నేరాలను సోవియట్ సైనిక న్యాయస్థానాలే పరిష్కరించేవి. తూర్పు జర్మనీని ఆక్రమించుకోగానే, సోవియట్ అధికారులు వెనుకటి నాజీస్థానం ట్రూపర్లు నెలకొల్పిన నిర్బంధ శిబిరాలు స్వాధీనం చేసుకున్నారు. మొదట్లో నాజీలతో పీటిని నింపారు. అమాయకులు కూడా ఇందుకున్నారు. వీరి విచారణలేదు, విడుదల గురించి తెలపటమూ లేదు. బంధు మిత్రులతో సంబంధాలు లేవు. వేలాదిమంది శిబిరాలలోనే చనిపోయారు. [illegible] ఆకలిబాధలతో ప్రాణాలు వదిలారు. ఇలా చచ్చిన వాళ్ళని లెఖ్ఖాపత్రం లేకుండా మూకవుమ్మడిగా ఖననం చేశారు. బాఓన్‌వద్ద గల శిబిరం 1950 లోగా రాండుసార్లు పూర్తిగా ఖాళీ అయిందంటే ఎంతమంది చచ్చివుంటారో అర్థం చేసుకోవచ్చు, ఆ ఒక్క జైలులోనే 14 వేల మంది ప్రాణాలు వదలినట్లు అంచనా.

1948 నాటికి ఈ నిర్బంధ శిబిరాలు రాజకీయ ఖైదీలతో నిండిపోయాయి. వీళ్ళందరినీ పాశ్చాత్య గూఢచారులు, విద్రోహులు, క్రింద జమకట్టారు. నిజానికి వీరుచేసిన నేరమల్లా కమ్యూనిస్టు విధానాలను వ్యతిరేకించడమే. వీరిలో చాలామందికి 25 ఏండ్ల కఠినక్రమ శిక్ష విధించారు. వాళ్లు పరదాగా రాజకీయాలు చర్చించుకుని వుండ నివ్వండి, కరపత్రాలు, పోలియట్ వ్యతిరేక ప్రచారం, సాగించి వుండనివ్వండి, వీదయినాగాని ఘోర నేరంగానే పరిగణించారు.

1949 లో రష్యన్ తుపాకి చెవిరింపులతో తూర్పుజర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్ అవతరించింది. 1950 లో శిబిరాలనుంచి ఖైదీలను తీసుకువెళ్లి వాల్డ్‌హేం బాజెస్, బోర్గ్రూపులలో జైళ్లలోపడేశారు. వెనుకటి శిబిరాలు నాజీహయాంలో ప్రాణాలుతోల్పోయిన వారిస్మృతి చిహ్నాలుగా వుంచారు. కాని యుద్ధానంతరం అదే శిబిరాలలో రష్యన్ హయాంలో చనిపోయిన 65 వేల మంది ఏరించి ఏరాతీసి చెక్కడమూ చేపట్టారు. సుఖలాలమూ తెలియబేయగు.

1950 లో రాజకీయ విచారణలు ప్రారంభమయాయి. మొదటిదెబ్బ జెహోవా సాక్షులపై పడింది, వాట్లయన్. ఇ.డి.టి. కంటకంగా తోచారు. అందుకని సామ్రాజ్యవాద బంట్లుగా వాళ్లని పరిగణించారు. జీవిత ఖైదు శిక్షలు చాలానందికి విధించారు.

ఇక తిరువాతి ప్రయోగాలు వర్తకుల ఆస్తులు సాగాయి. వీరు సోషలిజాన్ని నిరోధిస్తారని వీరికి 15 ఏళ్ళ జైలుశిక్షలు విధించి ఆస్తులు జప్తుచేశారు. పోట్స్‌డాంలో 12 మంది మాంసాహారవిక్రయాలు పడిపోయారు. ఇలా చచ్చిన వాళ్ళని లెఖ్ఖాపత్రం లేకుండా మూకవుమ్మడిగా ఖననం చేశారు. బాఓన్‌వద్ద గల శిబిరం 1950 లోగా రాండుసార్లు పూర్తిగా ఖాళీ అయిందంటే ఎంతమంది చచ్చివుంటారో అర్థం చేసుకోవచ్చు, ఆ ఒక్క జైలులోనే 14 వేల మంది ప్రాణాలు వదలినట్లు అంచనా.

1948 నాటికి ఈ నిర్బంధ శిబిరాలు రాజకీయ ఖైదీలతో నిండిపోయాయి. వీళ్ళందరినీ పాశ్చాత్య గూఢచారులు, విద్రోహులు, క్రింద జమకట్టారు. నిజానికి వీరుచేసిన నేరమల్లా కమ్యూనిస్టు విధానాలను వ్యతిరేకించడమే. వీరిలో చాలామందికి 25 ఏండ్ల కఠినక్రమ శిక్ష విధించారు. వాళ్లు పరదాగా రాజకీయాలు చర్చించుకుని వుండ నివ్వండి, కరపత్రాలు, పోలియట్ వ్యతిరేక ప్రచారం, సాగించి వుండనివ్వండి, వీదయినాగాని ఘోర నేరంగానే పరిగణించారు.

1949 లో రష్యన్ తుపాకి చెవిరింపులతో తూర్పుజర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్ అవతరించింది. 1950 లో శిబిరాలనుంచి ఖైదీలను తీసుకువెళ్లి వాల్డ్‌హేం బాజెస్, బోర్గ్రూపులలో జైళ్లలోపడేశారు. వెనుకటి శిబిరాలు నాజీహయాంలో ప్రాణాలుతోల్పోయిన వారిస్మృతి చిహ్నాలుగా వుంచారు, కాని యుద్ధానంతరం అదే శిబిరాలలో రష్యన్ హయాంలో చనిపోయిన 65 వేల మంది ఏరించి ఏరాతీసి చెక్కడమూ చేపట్టారు. సుఖలాలమూ తెలియబేయగు.

1950 లో రాజకీయ విచారణలు ప్రారంభమయాయి. మొదటిదెబ్బ జెహోవా సాక్షులపై పడింది, వాట్లయన్. ఇ.డి.టి. కంటకంగా తోచారు. అందుకని సామ్రాజ్యవాద బంట్లుగా వాళ్లని పరిగణించారు. జీవిత ఖైదు శిక్షలు చాలానందికి విధించారు.

ఇక తిరువాతి ప్రయోగాలు వర్తకుల ఆస్తులు సాగాయి. వీరు సోషలిజాన్ని నిరోధిస్తారని వీరికి 15 ఏళ్ళ జైలుశిక్షలు విధించి ఆస్తులు జప్తుచేశారు. పోట్స్‌డాంలో 12 మంది మాంసాహారవిక్రయదారులు తీర్పు. గదుల వెలుపల ఖైదీలు ఒకరితో ఒకరు మాట్లాడుకోరాదు. మాట్లాడితే 21 రోజుల ఏకాంతవాసం అదనపుశిక్ష! అంటే మూడు రోజులకోసారి పేడి భోజనం పెడతారు. ఒక రాత్రి ఎండు గడ్డిమీద పడుకోవాల్సి వుంటుంది. మిగతా సమయంలో రొట్టె, నీళ్లు మినహా ఏమీ వుండదు. రెండేరెండు దుప్పట్లు ఇస్తారు.

ఖైదీలుపడ్డే భోజనం సరిపోతుంది. కాని పుష్టికరమయింది కాదు. ఆరోగ్యకరమైనదీ జరగదు. విటమిన్ల పేరు తలచకూడదు, ఆ భోజనంలో!

ఏడాదికోసారి బంధువులనుంచి 8 కిలోగ్రాముల బరువుగల ఆహారపు పార్సిల్‌ను ఖైదీలు తెప్పించుకోవచ్చు. సంపాదనముంచి నెలకు 10-30 మార్కులు తెచ్చుకుని భోజనం కొనుక్కోవచ్చు. కాని ప్రభుత్వ భోజశాలలోల్లోని ఆహారం రుచి వచ్చి వుంటుంది.

ఒక గదిలో ఒక్క ఖైదీ బదులు ముగ్గురు నలుగురు, కూడా వుంటారు. రోజూ అరగంటసేపు వినోదం లభిస్తుంది. అంటే ఆవరణలో చుట్టూ పైనికులవలె నడుస్తూ జరగాలి!

ఖైదీ రోజుకు 8½ గంటలు పని చేయాలి. కొందరికి ఆదివారం కూడా పని వుంటుంది. నెలకు ఒక వుత్తరం వ్రాయచ్చు, తెప్పించుకోవచ్చు. కాని ఉత్తరాలు అధికారులు చదివి చూస్తారు. ఇక ఖైదీలకిచ్చే పత్రిక పార్టీ పత్రిక తప్ప మరొకటి వుండదు. పుస్తకాలు కూడా కమ్యూనిస్టులు, వారి అనుయాయులు, ప్రశంసనవే. ఖైదీలంతా రాజకీయ ఉపన్యాసాలు విధిగా హాజరుకావాలి.

తాపీదూ చాలా ఉదారంగా మానవతా భావంతో ఖైదీలను చూస్తున్నామని కమ్యూనిస్టులు అంటుంటారు. కాని తూర్పు జర్మనీలో

సీగ్‌ఫ్రిడ్ ఇలీ

కాలల అధిపతులను అమాంతం అరెస్టు చేశారు. ఇది వారి వ్యాపారం స్వాహా చేసుకుని నేర్పుకే.

తరువాత క్రమంగా వాణిజ్యవర్గాలు వరుసగా తుడిచిపెట్టి వేయబడ్డాయి. మధ్యశాల నిర్వాహకులు, గైడులు కూడా మాతిమైపోయారు.

1950-60 మధ్యకాలంలో కమ్యూనిజానికి వ్యతిరేకంగా నోరెత్తినవారంతా నేరస్తులుగా పరిగణించబడ్డారు. ఘోరశిక్షలకు గురియై చివరకు పత్తా లేకుండాపోయారు.

1957 డిసెంబరులో రాజ్యాంగం 6 వ సూత్రంక్రింద విధించే శిక్షలలో మార్పు చ్చింది. ఒకన్యాయ ప్రాతిపదికఅంటూ పెట్టారు. రాజకీయనేరం అన్నపదం నిర్వచనకోసం 11 సెక్షన్లపథం ఆక్రమించుకోవలసి వచ్చింది. అయినా ఇష్టంవచ్చినట్లు జైళ్లలో కుక్కేఅలవాటు ఈనాటికీ మానలేదు.

ఎవరయినా ప్రభుత్వ అధికారుల శాఖలపై విమర్శిస్తేచాలు. ఇక వారిని నిర్బంధించి విచారణకు పెట్టవచ్చు. అంతవరకూ ఎందుకు? ఉదా: ఒకపశ్చిమ జర్మన్ టెలివిజన్ కార్యక్రమాన్ని చూపించడానికి ఏతూర్పు జర్మనీ అయినా బంధుమిత్రులను ఆహ్వానించాడనుకోండి. అదిచాలు; గూఢచారి చర్యలు పాగిస్తున్నాడని ఆరోపించడానికి పశ్చిమజర్మనీకి పోవాలని ప్రయత్నించినాకూడా నేరమే. అసలు అలా ప్రోత్సహించినా తప్పే. అందుకు నాలుగేళ్ళవరకు శిక్షపడవచ్చు. ఇప్పటికీ 10 వేలమంది రాజకీయ ఖైదీలు మగ్గిపోతున్నారు.

తూర్పుజర్మనీలోని తీరప్రాంత పట్టణం రోస్టాక్ లో పీర్ గ్రీడి ఎలీ సంపాదకులుగా పనిచేశారు. విజ్ఞాన పత్రికల్లో అప్పుడప్పుడు వ్యాసాలు వ్రాసేవారు. 1949 లో ఈయనను పట్టుకు ఆరోపణలపై అరెస్టుచేసి 25 ఏండ్ల శిక్ష విధించారు. తిరువాతి బాధ్యత 11 ఏండ్లకు తగ్గించారు. ఈ శిక్ష పూర్తిగా అనుభవించాక, విడుదలకాగానే, పశ్చిమబెర్లిన్‌కు పారిపోయారు.

ఈ వ్యాసంలో రచయిత తూర్పుజర్మన్ జైలులో రాజకీయ ఖైదీల అవస్థలు వివరించారు. రాజకీయ నేరాలకు సంబంధించబడిన పౌరులను ఎలా వర్గీకరించినదీ తెలిపారు. ఇది అచ్చం హిట్లర్ హయాంలో న్యాయం ఎలా అమలుజరిగేదీ మరొకసారి గుర్తుకు తెస్తున్నది. —సం॥]

లేఖలు

గుంటూరులో పేరులేని గవర్నమెంటు బస్సులు

ఆర్యా, అనుకున్న ప్రకారంగా 26 వ తేదీనుంచి ప్రభుత్వ బస్సులు నడుచుచున్నవి. ఇందుకు సంతోషం. బస్సులన్నీ ఒకరీతిలో ఉండటంవల్ల ఊరికి చేర్లు చిన్న అక్షరాలలో ఉండటంవల్ల కొంతమంది ప్రజలు ఒక కౌరెక్కబోయి-వేరొక ఊరు వెళ్ళే కౌరెక్కి చాలా బాధపడుతున్నారు. గుంటూరు చీరాల వెళ్ళే బస్సులలో కొన్నిటికి పేర్లే లేవు. పేర్ల విషయంలో శ్రద్ధ వహించకపోతే ప్రజలు చాలా ఇబ్బంది పడవలసివస్తుంది. ఊరి పేర్లు అన్నీ పెద్దవిగా వ్రాస్తే ప్రయాణికులు త్వరగా ఎక్కగలుగుతారు. ప్రభుత్వంవారు ఇది గమనిస్తారని ఆశిస్తున్నాను.

—వి. ఆర్. శేఖర్, చేబ్రోలు.

* * *

పబ్లిక్ సర్వీసు కమిషన్ స్థితి

ఆర్యా, నేను 1960 డిసెంబరు నెలలో పబ్లిక్ సర్వీసు కమిషనువారు నడిపిన హోటు పరీక్షలకు ప్రభుత్వోద్యోగము నిమిత్తమై కూర్చొని యున్నాను. భాగ్యవాసిన కారణమునను, ఇంతవరకు నెలక్షను ఇవ్వని కారణమువలనను, నిర్ణయించిన రూ॥ 5/- రుసుము కెల్లించి, మార్కులు పంపవలసినదిగా కమిషన్ సెక్రటరీని ఎన్నో పర్యాయములు అభ్యర్థించినాను. ఇంతవరకునూ, నాకువచ్చే ప్రత్యుత్తరమునూ రాలేదు. మార్కుల గురించి కట్టెడ రుసుము త

జాతి జనకుడికి భారత ప్రజ శ్రద్ధాంజలి

దేశమంతటా 92 వ జయంత్యుత్సవం

రాజఘాట్ లో ప్రార్థనలు; సూత్రయజ్ఞం

న్యూఢిల్లీ, అక్టోబరు 2: మహాత్మా గాంధి 92 వ జన్మదినోత్సవం నేడు దేశమంతటా జరిగింది. జాతి జనకుణి స్మరించి భారత ప్రజలు అయనకు శ్రద్ధాంజలి ఘటించింది. నేటి వుదయం రాజ్ ఘాట్ లోని గాంధి సమాధివద్ద అసంఖ్యాకమైన ప్రజానీకం శ్రద్ధాంజలిని ఘటించింది.

ప్రార్థనలు, నూలువడికటం ఏర్పాటు చేశారు. రాజ్ ఘాట్ వద్ద నూలు వడికే కార్యక్రమం అక్టోబరి 1 వ ప్రారంభి మయ్యింది. అక్టోబరి 6 వరకు వుంటుంది.

ప్రార్థనా సమావేశం వుదయం 7 గంటలకు ప్రారంభమయ్యింది. వుపాధ్యక్షుడు, డా. రాధాకృష్ణన్ దీనికి అధ్యక్షత వహించారు.

సమావేశంలో గీతా, ఖురానులనుండి తీసిన ప్రవచనాలను దదివి వినిపించారు. భక్తి గీతాలు పాడారు.

నూలువడికే కార్యక్రమాన్ని కేంద్ర దేశీయాంగ మంత్రి, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అధ్యక్షత వహించారు.

గాంధి సమాధిని నేడు పలురంగుల పుష్పాలతో అకర్షణీయంగా అలంకరించారు.

తమిళనాడులకు ఇంటివద్దనే చికిత్సా సౌకర్యాలను కల్పించే పథకానికి ఆరోగ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

ప్రభుత్వ సిబ్బంది కొలనీలలోని కేంద్ర ఆరోగ్యశాఖ ఔషధాలయాలలో పారిశుధ్యదినోత్సవ కార్యక్రమం కూడా అమలుజరిగింది. ఆ కాలనీలలో పరిశుద్ధంగా ఉన్న ఇళ్లకు బహుమతులు పంచిపెట్టారు.

బొంబాయిలో

నేడు బొంబాయి పౌరులు బాపూజీ తమ హృదయ పూర్వక శ్రద్ధాంజలిని ఘటించారు.

వుదయం కొద్దిగా వానజల్లు కురిసినప్పటికీ, రాబర్ట్ మనీ హైస్కూలువద్ద వుత్సాహవంతులైన ప్రజలు అసంఖ్యాకంగా సమిగూడారు. మహారాష్ట్ర గవర్నర్, శ్రీ శ్రీ ప్రకాశ, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

గ్రామీణ వుపన్నిర్మాణ విషయంలో గాంధీజీ చేసిన బోధనలను ప్రజలు ఆకళింపు చేసుకోవలసిన అవసరాన్ని వారు చెప్పారు.

[illegible] సందర్భాన్ని బొంబాయి [illegible] కమిటి ఏర్పాటు [illegible] ఒకబహిరంగ [illegible] ఏర్పాటు చేసింది.

[illegible] గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు.

[illegible] బాలాజీ జయంత్యుత్సవం కూడా జరిపింది. పుట్టినరోజు [illegible], శ్రీ కె. ఎం. [illegible] అధ్యక్షత వహించారు.

[illegible] మేయర్, బొంబాయి మేయర్, [illegible] వోర్లికర్ చాపట్టీవద్ద ఒక [illegible] ప్రారంభిస్తారు. ఈ [illegible] బొంబాయి హరిజనసేవక సంఘం ఏర్పాటు చేసింది.

[illegible] పరీక్షల ప్రయోగం కొనసాగుటంపట్ల బొంబాయి ప్రజలనిరసన తెల్పేందుకు పత్రికా సంపాదకులు, వ్యాపారసంఘాలు, సంఘ సేవకులు నేడు మౌనంగా వూరేగింపు చేయనున్నారు.

హైదరాబాదులో సూత్ర యజ్ఞం

హైదరాబాదు, అక్టోబరు 2:— భారత జాతిపిత మహాత్మాగాంధీజీ జయంతి ఆంధ్రప్రదేశ్ రాజధానీ నగరంలోను, తదితర ప్రాంతాలలోను ఉత్సాహ భరితంగా జరుపబడింది. ప్రభాత భేరీలు, భారీఎత్తున సూత్రయజ్ఞాలు, ప్రార్థనలు జరిగాయి. పారిశుభ్రత ప్రచారం, మిశ్రమ ఎరువుల ప్రచారం, టి. బి. నివారణ అమ్మకం పథకాలను ఈ సందర్భంలో ప్రారంభించారు.

వాతావరణం మేఘావృతమయి. చెదురుముదురుగా చినుకులు పడుతున్నప్పటికీ రాష్ట్ర రాజధానీ నగర ప్రజలు బందలాదిగా ఉత్సాహంగా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో నేటినుంచి 26 పూర్వ విస్తరణ బ్లాకులు పనిచేయడం ప్రారంభించాయి. దీనితో రాష్ట్రంలో మొత్తం విస్తరణ కేంద్రాలసంఖ్య 445 కి పెరిగింది. గత సంవత్సరం ప్రారంభించిన 17 పూర్వ విస్తరణ కేంద్రాలను నేటినుంచి ప్రథమదశ కేంద్రాలుగా మార్చారు.

నేటి ఉదయం, నగరంలో మేయరు శ్రీ రామారావు నాయుడు మహాత్ముని శిలాప్రతిమకు పుష్పమాలతో అలంకరించారు. సాయంత్రం గాంధిభవన్‌లో ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి ఆధ్వర్యాన ఒక బహిరంగసభ జరిగింది. సమావేశానికి ముందు, 'మత్తుపదార్థాలను సేవించడం మానాలి' 'తెలంగాణాలో మద్యనిషేధం ప్రవేశపెట్టాలి' అనే నినాదాలఅట్టలను చేతిబూనిన శిశువులు ఊరేగింపు జరుపబడింది. గవర్నర్ శ్రీ భీమసేన్ సాచార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గాంధీసాహిత్య ప్రచారం, జాతీయ సమైక్యతాభావ్యక్తి తెలంగాణాలో మద్యనిషేధం మొదలయిన అంశాలపై సర్వోదయ నాయకులు, కార్యకర్తలు ప్రసంగించారు. సర్వోదయసూత్రాలను ప్రజలు తమ దైనందిన జీవితంలో సాధన చేయాలని గవర్నరు పిలుపు నిచ్చారు.

కోయంబతూరులో

కోయంబత్తూరు, అక్టోబరు 2:— గాంధి జయంత్యుత్సవాల తోపాటు నేడుచిట మూగ, చెవిటి పాఠశాలవద్ద బడిపిల్లలకు వుచిత మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశారు. పురపాలక సమితి ఏర్పాటుచేసిన ఈ పథకానికి మద్రాసు స్థానిక పరిపాలనా మంత్రి, శ్రీమతి లూర్దుమ్మాళ్ సైమన్ ప్రారంభోత్సవం జరిపారు. రమారమి 18000 మంది పిల్లలకు భోజనాలు పెట్టారు.

ఈ పథక విజయానికి ప్రజలు తమ యదాశక్తి తోడ్పడాలని వారు చెప్పారు. తృతీయ ప్రణాళిక ముగిసేటికి రాష్ట్రంలోని 17 లక్షల బడిపిల్లలకు వుచిత మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేయదలిచినట్లు శ్రీమతి లూర్దుమ్మాళ్ తెల్పారు. ఈ పథకానికి రు. 2 కోట్ల 11 లక్షలు కేటాయింపబడినట్లు వారు తెల్పారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన పురపాలక సంఘాధ్యక్షుడు, శ్రీ ఎం. భూపతి, ఈ పథకానికి పురపాలక సంఘం రు. 75,000 మంజూరుచేసిందని, మొదట్లో 5000 మంది బీదపిల్లలకు భోజనాలు పెట్టటంలో ప్రారంభించి మూడు నెలల్లో ఆ సంఖ్యను రెట్టింపు చేయనున్నదని తెల్పారు. ఈ పథకం క్రింద పురపాలక సంఘంక్రింద పనిచేసే 40 ప్రాథమిక పాఠశాలలు కూడా వున్నాయి. మద్రాసు ప్రభుత్వం రు. 1 లక్ష సహాయం చేయనున్నదని వారు తెల్పారు.

పురపాలక సంఘం నడిపే మరో మూడు ప్రాథమిక పాఠశాలల్లో కూడా శ్రీమతి లూర్దుమ్మాళ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కలకత్తా

గాంధి జయంతిని నేడు కలకత్తా, పరిసరాల్లోని ప్రజలు కడు వుత్సాహంతో జరుపుకున్నారు.

[illegible] బ్యారక్ పూర్ లో గాంధీ ఘాట్ వద్ద గాంధీ ప్యారక్ చిహ్నంపై రాష్ట్ర హోంమంత్రి శ్రీ పి. సి. సేన్, పెక్కుమంది శాసనసభ్యులు పుష్పగుచ్ఛాలు వుంచారు. ప్రభుత్వ జానపద విజ్ఞాన శాఖ సభ్యులు రామ్‌ఘన్, తదితర భక్తి గీతాలు పాడారు.

మహాత్మాగాంధి బోధించిన అహింసా సిద్ధాంతం నేడు కష్టాలపాలైన ప్రపంచానికి శాంతి చేకూరుస్తుందని ఆశిస్తున్నామని శ్రీ సేన్ తెల్పారు.

కేరళ

త్రివేంద్రం, అక్టోబరు 2: త్రివేండంలోని సంఘ సేవకులు, 1000 మంది విద్యార్థులు నేడు చీపుళ్ళు, బకెట్లు చేతిబూని నగరంలోని మురికి ప్రాంతాలను శుభ్రం చేశారు.

అంతకు ముందు పోలీసు స్టేడియంలో ఒక సమావేశం జరిగింది. అందులో పసంగిస్తూ, కేరళ సభాపతి శ్రీ సి. హెచ్. మహ్మద్ కోయా సంవత్సరంలో వారు నగర పరిశుభ్రతకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ పారిశుద్ధ్య దినంగా గాంధిజయంతిని నిర్ణయించటం ఎంతో సమంజసమని వారు పేర్కొన్నారు. శ్రీ కోయా స్వయంగా వురపాలక సంఘం బజారును పరిశుభ్రం చేశారు.

ఎర్నాకులం

ఎర్నాకులం, అక్టోబర్ 2: జాతీయ పారిశుద్ధ్యదినోత్సవ సందర్భంలో నేడు నగరంలోని వీధులు, బస్సుస్టాండులు, బజార్లు మొదలైన వాటిని శుభ్రం చేయటంలో ప్రజారోగ్య అధికారులు, పారిశుద్ధ్య కార్మికులతో పాటు వివిధ సంఘసేవా సంస్థలకు చెందిన పెక్కువాలంటీర్ దళాలు పనిచేశాయి.

ఈ వుద్యమానికి మునిసిపల్ చైర్మన్ శ్రీ పీటర్ కొచెరియా ప్రారంభోత్సవం జరిపారు.

స్థానిక గాంధితత్వ విచార్ పరిషత్ నేటి వుదయం జాతీయ ప్రార్థన జరిపింది. నూలు వడకటంలో పోటీ పెట్టింది.

వంతెన ఆవిష్కరణ

కాలికట్, అక్టోబరు 2: కున్నుంగళం - ముక్కంగోడుపై చెగువుజ నదిమీదుగా నిర్మింపబడిన చేతుకడవు వంతెనకు నేడు గాంధిజయంతినాడు కేరళ గవర్నర్, శ్రీ వి. వి. గిరి ప్రారంభోత్సవం జరిపారు. ఈ వంతెన నిర్మాణానికి రు. 4.5 లక్షలు ఖర్చయింది.

ఈ వంతెన మలబార్ జాతీయ ముస్లిం నాయకుడు, కీ. శే. అహ్మద్ అబ్దుల్ రహిమాన్ పేరిట నామకరణం చేయబడింది.

రాయలసీమ క్షామ పరిస్థితి

ఈనెల 15 నుంచీ అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 2: క్షామ పరిస్థితినిగూర్చి స్వయముగా తెలుసుకొనే నిమిత్తము అక్టోబరు 15 నుండి తాము అనంతపురం జిల్లాలో పర్యటించనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న కమ్యూనిస్టు నాయకుల రాయభారవర్గమునకు చెప్పారు.

ఆంధ్ర ప్రదేశ్ సమితి, కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పీలం గాజశేఖర రెడ్డి, శాసనసభలో ప్రతిపక్షము నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. నాగిరెడ్డి ఆంధ్రప్రదేశ్ కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు ముఖ్యమంత్రిని వారి నివాసములో కలుసుకొని తుంగభద్ర ఎగువ కాలువ నిర్మాణమును, పిల్లకాలువల నిర్మాణమును చురుకుగా కొనసాగించి మొత్తము ధనమును రెండు సంవత్సరాల మీద ఖర్చు చేయాలని, ఈ సంవత్సరం నుండే క్షామ పీడిత అనంతపురము జిల్లాలకు, ఇరుగు పొరుగు ప్రాంతాలకు చెందిన రెండు లక్షల మందికి పని పాటలు కల్పించాలని కోరుతూ ఒక విజ్ఞప్తిని అందజేశారు. బరసగా అయిదేళ్ళనుంచి ఈ ప్రాంతములో వర్షాలు లేవని తెలియజేశారు.

ఈ రాయభారవర్గము ముఖ్యమంత్రిని కలుసుకున్నప్పుడు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, వ్యవసాయమంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి, బోర్డు సభ్యుడు శ్రీ యం. వి. రాజు కూడా వున్నారు.

తుంగభద్ర ఎగువకాలువ నిర్మాణము చురుకుగా కొనసాగింద బడుతుందని ముఖ్యమంత్రి కమ్యూనిస్టు నాయకులకు హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

అయితే గండి కేంద్రాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి సుముఖముగాలేరు. ఇతర ప్రాంతాలనుంచి, నల్లమలైనుంచి పశుగ్రాసము సప్లయి చేయిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

నవచైనా ద్వాదశ వార్షికోత్సవం

నాయకుల సమక్షంలో 5 లక్షల ప్రజ కవాతు

పెకింగ్, అక్టోబరు 1: నవచైనా ద్వాదశోత్సవం సందర్భంలో నేడక్కడి స్వర్ణధామపుచౌకలలో 5 లక్షలమంది తమ నాయకుల సమక్షంలో కవాతు ప్రదర్శనం చేశారు.

కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావ్ సీటుంగ్, రాజ్యాధిపతి లియూషావోచి, ప్రధాని చౌఎన్‌లై ప్రభృతులు ప్రతినిధులుగావచ్చిన నేపాల్ రాజు మహేంద్ర, క్యూబా అధ్యక్షుడు డోర్టికోస్, బెల్జియం రాజమాత ఎలిజబెత్‌ల సరసను కూర్చుని ఈ ప్రదర్శనాన్ని తిలకించారు.

హిందీ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలు

కేరళ, మైసూరుల్లో స్థాపనకు రు 359 వేల కేంద్రసహాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 1: కేరళ, మైసూర్ రాష్ట్రాల్లో ఒక్కొక్క హిందీ ఉపాధ్యాయుల శిక్షణకళాశాలను నెలకొల్పే నిమిత్తం, భారతప్రభుత్వం గష్ట్రప్రభుత్వాలకు రు. 359 వేలను మంజూరుచేసింది.

ఈ రెండు కళాశాలలు 200 మంది హిందీ ఉపాధ్యాయులకు శిక్షణ యిస్తాయి.

కేరళ కళాశాలకు రు 275 వేలు మైసూర్ లో ఏర్పాటుచేసే కళాశాలకు రు 84 వేల సహాయాన్ని కేంద్రం మంజూరుచేసింది.

3 సంస్కృత వాచకాలకు ప్రభుత్వ బహుమతులు

న్యూఢిల్లీ, అక్టోబరు 1: సంస్కృతంలో తెలివితేటలవారిగా మూడు వాచకాలను తయారుచేయటంకోసం ఉద్దేశించబడిన పథకం క్రింద బహుమతి ప్రదానానికి భారతప్రభుత్వం మూడు పుస్తకాలను నిర్ణయించింది. ఈ వాచకాలు ముఖ్యంగా, 6, 7, 8 తరగతులకు ఉద్దేశింపబడ్డాయి.

మార్సిలో శ్రీ కెనెడీ పాకిస్తాన్ పర్యటన

కరాచీ, అక్టోబరు 1: అధ్యక్షుడు కెనెడీ వచ్చే మార్చిలో పాకిస్తాన్ పర్యటనకు వస్తారని భావిస్తున్నట్లు యిక్కడి అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ గత జూన్‌లో అమెరికా వెళ్లినప్పుడు, తమ దేశాన్ని సందర్శించవలసిందిగా అమెరికా అధ్యక్షుణ్ణి ఆహ్వానించి ఉన్నారు.

అనంతపురం జిల్లాకు 750 టన్నుల బియ్యం

వెంటనే చౌకదుకాణాలకు సరఫరాచేయాలని ప్రభుత్వాదేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, అక్టోబరు 2:

అనంతపురంజిల్లాలోని 200 చౌకదుకాణాలకు 750 టన్నుల బియ్యాన్ని వెంటనే సరఫరాచేయాలని ఉత్తరువు చేసినట్లు వ్యవసాయశాఖామంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఈ సాయంత్రం వెలియజేశారు.

2 వేల టన్నుల మధ్యప్రదేశ్ బియ్యాన్ని అనంతపురంజిల్లాకు ప్రభుత్వం కేటాయించిందని, అవసరమయితే మరికొన్ని చౌక దుకాణాలకుకూడా తెరచి, ప్రజలకు అందుబాటులో వుండేటట్లుగా చేస్తామని మంత్రి వెల్లడి చేశారు.

ఈ నెల 5 వ తేదీనుంచి 2 రోజులపాటు అనంతపురంజిల్లాలో పర్యటించి, కరువు పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తామని తెలియజేశారు.

నల్లమలై అడవులనుంచి 2 వేల టన్నుల పశుగ్రాసాన్ని అనంతపురం జిల్లాకు పంపాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింపని, అంతేగాక రిజర్వు అడవులలో పశువులు గ్రాసాన్ని మేయడానికి అనుమతించారని తెలియజేశారు.

అనంతపురంజిల్లాలో కరువు నివారణకు ప్రభుత్వం కేటాయించిన రు 10 లక్షలలో గోడౌనుపనులకు రు 2½ లక్షలు, కొత్తభావుల పబ్లిక్ పథకాలకు రు 3 లక్షల 75 వేలు, తిత్కాలి బుణాలకు రు 2 లక్షలు, దైనందిన జీవనం గడుపుకొనేందుకు బుణంక్రింద రు 25 వేలు, పశుగ్రాసపు బుణానికి రు 25 వేలు, చిన్న నీటివనరుల పనులకు రు 1,25,000 విభాగించడం జరిగింది.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి కరువు ప్రాంతాలలో పర్యటించి వచ్చిన తరువాత ఈనెల 14 వ తేదీ పర్యటనాన్ని భవాలను మంత్రివర్గానికి నివేదిస్తారు.

స్వగృహానికి తారాసింగ్ రాక

అమృత్‌సర్ అక్టోబరు 2: నిన్న సాయంకాలం 48 రోజుల ప్రాయోపవేశ దీక్షను విరమించిన అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్‌ను స్వర్ణదేవాలయంలోని పవిత్రం నుంచి ఇవాళ స్వగృహానికి తీసుకుని వచ్చారు. ఇది ఆయన జీవితంలోనే జరిగింది. ఆకాలీ నాయకుని వెంట ఆయనకార్యకర్తలు [illegible] ప్రధానమంత్రి యివ్వాలని [illegible] గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి, ఆర్థిక కార్యకలాపాల వికేంద్రీకరణకు మరింత ప్రాధాన్యతలతో పని చేయాలని జాతీయ సమైక్యతా మహాసభ కోరింది.

జాతియొక్క సమగ్రతను సంఘటితశక్తిని పరిరక్షించి, జాతీయ సమైక్యతను పెంపొందించటమే యీ మహాసభ చేసిన వివిధ నిర్ణయాలు, సిఫార్సుల ప్రధాన ఆశయమన్న విషయాన్ని నిరంతరము జ్ఞాపక ముంచుకోవాలని యీ ప్రకటన హెచ్చరించింది.

సిరియా ప్రభుత్వం: ఇరాన్ గుర్తింపు

టెహరాన్, అక్టోబరు 2: సిరియా కొత్త ప్రభుత్వాన్ని ఇరాన్ ప్రభుత్వం గుర్తించింది.

'కుల, మత ప్రాంతీయ తత్వాల నెదుర్కొని ఐకమత్యం వృద్ధిచేయాలి'

పాఠ్యపుస్తకాల తయారీకి కేంద్రసంస్థ

న్యూఢిల్లీ అక్టోబర్ 2:

పాఠ్యపుస్తకాలను రాష్ట్రీయ లేదా ప్రాంతీయ స్థాయిపైకంటే జాతీయ స్థాయిలో ప్రయాలనీ, కోరి ఏదైనా ఒక ప్రాంతీయభాషలో రచించినప్పుడు దానిని యితరభాషలోకి అనువదించటానికిగాని అనుసరించటానికిగాని తగు ఏర్పాట్లు సులభంగా చేయాలనీ జాతీయ సమైక్యతా సభ ఆమోదించిన ప్రకటనలో సూచించింది.

అందులో ఇంకా ఇలా ఉంది. వివిధ రాష్ట్రాల మధ్య పాఠ్యపుస్తకాల రచనా పద్ధతి పై సలహా యివ్వటానికిగాని లేదా ఆయా రాష్ట్రాలలో నిర్ణయించబడిన పాఠ్యపుస్తకాలను పరిశీలించేందుకుగాని, వివిధ రాష్ట్రాలకు చెందిన సుప్రసిద్ధ విద్యావేత్తలు, విశ్వవిద్యాలయ అధ్యాపకులతో ఒక జాతీయ సలహామండలిని ఏర్పాటు చేయాలన్న విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయసంఘం సిఫార్సును మహాసభ ఆమోదించింది. అలాంటి పాఠ్యపుస్తకాలను తయారుచేసేపనిని ఒక విభిన్నమైన కేంద్ర వ్యవస్థకు అప్పగించవలసి ఉంటుంది.

అల్పసంఖ్యాక భాషలను ఉపయోగిస్తున్న పాఠశాలలను, కళాశాలలను రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకుగాని, బోర్డులకుగాని అనుసంధించటానికి వీలులేనప్పుడు, రాష్ట్రానికి వెలుపల ఉన్న విశ్వవిద్యాలయాలు, బోర్డులతో అనుసంధింప వచ్చునని గూడా సమావేశం తెలియజేసింది. ఇప్పుడున్న అనుబంధాలు యథాతథంగా కొనసాగవచ్చు.

ప్రతిరోజు అరంభంలో సూచించబడిన ప్రార్థనతోపాటు, మన రాజ్యాంగంలోని పీఠికను గూడా పఠించవచ్చునని సభ సూచించింది.

వివిధ ప్రాంతాల సమస్థితి

జాతీయ సమైక్యతను అర్థికాభివృద్ధిని సాధించే విషయంలో, యీ సమైక్యతా సాధనకు వివిధ ప్రాంతాల ఆర్థికపరిస్థితిని సమంగా అభివృద్ధి పరచటము ముఖ్యమని యీ మహాసభ స్పష్టంచేసింది. కొంటి ఆర్థికంగా వెనుకబడివున్న రాష్ట్రాలకు, శీఘ్రంగా అభివృద్ధిపరచటానికి, జాతీయ, రాష్ట్రీయ [illegible] ప్రాధాన్యం యివ్వాలని సభ పేర్కొన్నది.

గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి, ఆర్థిక కార్యకలాపాల వికేంద్రీకరణకు మరింత ప్రాధాన్యతలతో పని చేయాలని జాతీయ సమైక్యతా మహాసభ కోరింది.

జాతియొక్క సమగ్రతను సంఘటితశక్తిని పరిరక్షించి, జాతీయ సమైక్యతను పెంపొందించటమే యీ మహాసభ చేసిన వివిధ నిర్ణయాలు, సిఫార్సుల ప్రధాన ఆశయమన్న విషయాన్ని నిరంతరము జ్ఞాపక ముంచుకోవాలని యీ ప్రకటన హెచ్చరించింది.

నెహ్రూ ఉద్బోధ: పంజాబ్ పంచాయతీరాజ్ కు ప్రారంభం

నండీఘర్, అక్టోబర్ 2:

కుల, మత, ప్రాంతీయ, భాషా దురభిమానాలను ధైర్యంగా ఎదుర్కొని భారతజాతి ఐకమత్యాన్ని పెంపొందించాలని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడిక్కడ ఉద్బోధించారు.

"ఈ దుష్టతత్వాల పతనం అప్పుడే ప్రారంభమైంది. గతంలో భారతదేశాన్ని బలహీనంచేసిన, ఈ నీచపు అడ్డుగోడలను నిర్మూలించడానికి కృతనిశ్చయులమై ఉన్నాం' అన్నారు.

నాలుగురోజులపాటు ఢిల్లీలో జరిగిన జాతీయ సమైక్యతా మహాసభ జాతీయ సమైక్యతకు ప్రజలలో హృదయ పరివర్తన తెచ్చేమార్గంమాపి అద్భుతమైన పని చేసిందని నెహ్రూ శ్లాఘించారు.

పంజాబ్‌లో పంచాయతీరాజ్ కు ప్రారంభోత్సవంచేస్తూ నెహ్రూ ఈ ప్రసంగం చేశారు. ఉత్సవం రాజేంద్ర పార్కులో జరిగింది. కొత్తగా పంచాయతీలకు, సమితులకు ఎన్నికైన అనేక వేలమంది సభికు హాజరైనారు.

శ్రీ నెహ్రూ ఇలా అన్నారు.

"మతం, భాష ఇలాంటి విషయాలపై అంతః కలహాలు పద్దు. అశోక, హర్షవర్ధన, అక్బర్ చక్రవర్తుల నాటినుండీ భారతప్రజలు సహనశీలాన్ని పద్యావాన్ని అలవర్చుకున్నారు. అశోక చక్రవర్తి శిలాస్థంభాలపై చెక్కించింది ఇలాంటి సుగుణాలను గురించే భారతదేశంలో ఇప్పుడున్నంత ఐకమత్యం, ఏనాడూలేదు. దేశానికి ఇప్పుడున్నంత బలం ఎన్నడూలేదు. ఇతర దేశాలతో పోల్చినా, మన దేశ మంతటి బలంగల దేశాలు బహుస్వల్పం."

"అయినప్పటికీ, అనేక త్యాగాలు చేసి సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవానికి మనం నిరంతరం జాగరూకులమై ఉండాలి. స్వాతంత్ర్య సంరక్షణకు ఇతోధికమైన త్యాగాలకు సంసిద్ధులుగా ఉండాలి."

"తగాదాలు సంఘర్షణలు ఉన్నచోట స్వాతంత్ర్యం చేయిజారిపోతుంది కనుక అప్రమత్తులమై స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకుంటూ ఉండాలి."

"స్వతంత్ర భారతంలో భాషా సమస్యపై గాని, మరేదైనా చిన్నవిషయాలపై గాని సంఘర్షణ ఎంతమాత్రం అర్థంకాదు. దేశంలో పరిణామం కరవేగంతో జరుగుతోంది; దేశం అభ్యుదయ మార్గంలో అంగలు వేసుకుంటూ ముందుకు సాగుతోంది. భారత సమాజ స్వరూపం త్వర త్వరగా మారిపోతున్నది." వచ్చే 10, 15 ఏళ్లలో దేశస్వరూపం బాగా మారిపోగలదు. ఇదంతా సాధించాలంటే మనం కష్టపడి పనిచేయాలి; సంపద పెంపొందించాలి; వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తి అభివృద్ధిచేయాలి"

"తారాసింగ్ దీక్ష మానిపించడం కు సంతోషిస్తున్నాను. ఇందు మూలంగా ప్రతి ఒక్కరి మనస్సు కుదుటపడింది. కార్యభారం దించినట్లయింది" అని నెహ్రూ అనగానే సభలో హర్షధ్వానాలు చేశారు.

భాషా సమస్యను ప్రస్తావించి ఇలా అన్నారు ఇక్కడ కొన్ని ప్రాంతాలలో పంజాబీ ప్రజలమైనభాషగా ఉన్నా కొన్నిచోట్ల హిందీ ఉన్న ఇక్కడ హిందీ, పంజాబీల మధ్య వివాదాలు ఉండనక్కర్లేదు, అందరికీ పంజాబీ తెలుసు పంజాబని ప్రతి ఒక్కరు చదవాలి.

సిరాజ్ అరెస్టు

డమాస్కస్, అక్టోబర్ 2:

సంయుక్త అరబ్ రిపబ్లిక్ మాజీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ హమీద్ సిరాజ్‌ను అరెస్టుచేసినట్లు ఇవాళ అధికారరీత్యా ప్రకటించారు.

సిరాజ్ ఒకప్పుడు అధ్యక్షుడు నాసర్ సిరియాలో అనుసరించిన విధానాలు బలపరచిన వ్యక్తి. అయితే సిరియా తిరుగుబాటుకు ముందు నాసర్‌తో విభేదాలు వచ్చి పదవికి రాజీనామా ఇచ్చారు.

సరాజ్ అరెస్టుసంగతి తెలుపుతూ, డమస్కస్ రేడియో ప్రసారం చేసిన ప్రకటనలో ఇలా ఉంది.

"సరాజ్ ఇల్లు వదలి ఎక్కడికో పారిపోవాలని ప్రయత్నించాడు. కొత్త ప్రభుత్వం విప్లవాచరణలకు ఒడిగట్టకుండా ఆయనను అరెస్టు చేయడమేంది దేశభద్రతను కాపాడటానికి, వ్యక్తిగతమైన దురాశలు మట్టుపెట్టడానికి ఈ అరెస్టు జరిగింది."

అరబ్ జాతి సమైక్యత: కుజ్ బారీ ప్రకటన

డమాస్కస్ (సిరియా), అక్టోబర్ 2: సిరియా ఇకముందు కూడా ఈజిప్టుయునైటెడ్ సోదరులతో పరిగణించి, అరబ్బులమధ్య చీలికలు తొలగించేందుకు, అరబ్ జాతి సమైక్యతకు వారితో కలిసి కృషిచేయగలదని కొత్త సిరియా ప్రభుత్వాధిపతి శ్రీ కుజ్ బరీ నిన్న ఇక్కడ విశదపరిచారు.

తీసను అభినందించదగ్గిన న్యాయమూర్తుల, న్యాయవాదుల, వణిక్పుముఖుల, మత నాయకులప్రతినిధి వర్గాలతో సిరియా ప్రధాని ముచ్చటిస్తూ తమ ప్రభుత్వ ప్రకటనలన్నింటిలోను విశదపరచినట్లు ఈజిప్టు యునలతో సౌభ్రాత్రసంబంధాలను పునరుద్ధరించ కృషి చెయ్యగలమని చెప్పారు.

శ్రీ కుజ్ బారి విదేశాంగశాఖా మంత్రిగా కూడా వ్యవహరిస్తారు.

సిరియా ప్రకటన

డమాస్కస్, అక్టోబర్ 2: సిరియాలోని పెద్దనగరాలలో ఒకటైన అలెప్పోలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరిగినట్లుగా కైరోనుంచి వెలువడిన వార్తలు సత్యదూరమని, దేశమంతటా పరిస్థితులు కుదుటపడి శాంతి నెలకొన్నదని, ప్రభుత్వోద్యోగులు తమ తమ కార్యకలాపాలను యథావిధిగా నిర్వహిస్తున్నారని సిరియా అధికారులు నేడు ప్రకటించారు. అవకాశవాదులు గుప్పుచారానికి అవకాశం లేకుండా చెయ్యడమే విశ్వవిద్యాలయాలు, పాఠశాలలు మూసివేయడంలో ఉద్దేశమన్నారు.

అరబ్ రిపబ్లిక్ పతాక: మార్పు వుండదట

కైరో, అక్టోబర్ 2: సిరియా నేడు పడిపోవటానికి సంయుక్త అరబ్ రిపబ్లిక్ పేర్కొన్న, ప్రస్తుత పతాక, జాతీయ గీతం, మునుపటివలె నేషకనుండుకూడా వుండగలవని "అతిఆవహం"లో అధికార ప్రకటన వెలువడింది

ఈజిప్టు, సిరియాలు విడిపోవడం నిస్సందేహంగా పర్యవసానమైతే సిరియా, ఈజిప్టుల యూనియన్ వారసునిగా పూర్వపు పతాకను, పేరును, జాతీయ గీతాన్ని ఈజిప్టు వుంచుకోగలదనికూడా ప్రకటనలో కలదు.

ఆర్థిక, రాజకీయ, సాంఘికరంగాలలో అరబ్ సమైక్యతకు సంయుక్త అరబ్ రిపబ్లిక్ ఇకముందుకూడా ప్రధాన కేంద్రంగా వుండగలదని కైరోపత్రిక సువిదితం చేసింది.

లోకిమో, సెప్టెంబరు 30: దక్షిణ కురిల్ దీవులపై పెత్తనం గురించిఅనేక అంతర్జాతీయ విప్పుదాలద్వారా ఇది వరకే పరిష్కారం కుదిరిందని, జపానుకు పెట్టే పెత్తనాన్ని లేదని సోవియట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ జపాన్ ప్రధానికి తెలియజేసినట్లు జపాన్ విదేశాంగశాఖ ప్రకటించింది. ఈ దీవులు 1945 లో రష్యాఆధీనం చేయబడినవి.

షోంబే సైన్యంలో తెల్లవాళ్ల వేషం మార్పు

సమితి ఆదేశం తప్పించుకునేందుకు అకస్మాత్తుగా మామూలు పౌరులైనఉదంతం

ఎలిజబెత్ విల్లే, అక్టోబర్ 2:

షోంబే సైన్యంలోని శ్వేతజాతి కిరాయి అధికార్లందరూ అకస్మాత్తుగా సైన్యంలో కొలువుమాని మామూలు పౌరులుగా మారిపోయారు. ఇలా మారినవాళ్లలో బ్రిటన్, ఫ్రాన్స్, దక్షిణాఫ్రికా మొదలైన దేశాలకు చెందినవాళ్లున్నారు. కటాంగాలో ఉన్న తెల్లజాతి కిరాయి సైనికోద్యోగులందరినీ దేశంనుంచి వెళ్లగొట్టాలని సమితి ఇచ్చిన ఆ దేశానికి మా జవాబిది అని శ్రీ షోంబే మొన్న శనివారం నాడు అన్నారు.

నిన్న జాదోర్ విల్లేలో రాయిటర్ విలేఖరి ఒకర్ఫెంచి కాప్టెన్‌ను కలుసుకుని మాట్లాడగా తానిప్పుడు ఒకగనిలో ఇంజనీరుగా పనిచేస్తున్నానని చెప్పాడు. ఆయన మామూలు పౌరుడుగా ఉన్నాడు. కాప్టెన్ అని విలేఖరులు సంబో

తూర్పు గోదావరిలో స్వతంత్రపార్టీ సభ

కాకినాడ, సెప్టెంబరు 26: రాష్ట్ర స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి (ఎం. ఎల్. ఏ) తూర్పుగోదావరిజిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ యం. వి. శాస్త్రి (ఎం. ఎల్. సి) కార్యదర్శి శ్రీ కేసూరిరావు ప్రభృతులు ఈనెల 23, 24 తేదీలలో అలమూరు, పెరింగి, కపిలేశ్వరపురం, గాలిగపరం; పేకి అంగరపర్రా గ్రామాలలో పర్యటించి అక్కడ జరిగిన సభలలో పార్టీ కార్యక్రమాన్ని వివరించారు.

అలమూరులో సభకు శ్రీ పురాణపండ రామమూర్తి, కపిలేశ్వరపురంలో సభకు శ్రీ మెల్లి చినవీరన్న అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మోకా సూర్యనారాయణ, ఎం. వి. బి. ఎస్. ఆర్. శర్మ, యేటి శేషగిరిరావు, బాపా మాణిక్యం ప్రభృతులుకూడా ఈ సభలలో ఉపన్యసించారు.

దివితాలూకా స్వతంత్రపార్టీ

దివిపల్లి, సెప్టెంబరు 26: దివి తాలూకా స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ వేమూరి వెంకటకృష్ణారావు కింది సభ్యులతో తాలూకా పార్టీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీయుతులు: పరుచూరి భాస్కరరావు (ఉపాధ్యక్షులు) నుండవ జగన్మోహనరావు (కార్యదర్శి) తాటూరి సీతారామదాసు (సహాయ కార్యదర్శి) మూలెంపాటి ఆంజనేయులు, దోనేపూడి వెంకటేశ్వర్లు, కోగంటి వెంకటరంగారావు, అల్లమల్ల బసవయ్య. కొర్రపాటి జగన్మోహనరావు, మేకా సుబ్బారావు, తుమ్మల చంద్రశేఖరరావు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, చిగురుపాటి రామదాసు, గడ్డిపాటి మోహనరావు రామకృష్ణారావు, గొర్రెపాటి వెంకట్రాయలు, శ్రీమతి గుత్తికొండ కమలాదేవి. (సభ్యులు).

మద్రాసు కార్పొరేషన్ 274 వ వ్యవస్థాపక దినోత్సవాలను శ్రీ లక్ష్మణస్వామి మొదలియార్ సెప్టెంబరు 29 న ప్రారంభించారు. శ్రీ వి. వి. గిరి అధ్యక్షత వహించారు. వెనుకనుంచున్నవారు మద్రాసు మేయరు శ్రీ వి. మునుస్వామి.

రాష్ట్రవార్తలు

చిత్తూరు కాలేజి విద్యార్థి సంఘం

చిత్తూరు, సెప్టెంబరు 26: చిత్తూరు ప్రభుత్వ కళాశాల విద్యార్థి సంఘానికి విద్యాశాఖ జైంట్ డైరక్టరు డా॥ ఎస్. రామ్‌లాల్ గారు నిన్న ప్రారంభోత్సవం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. వి. వి. సుబ్బరాజు సదస్యులకు స్వాగతం చెప్పారు. కళాశాల కమిటీ అధ్యక్షుడు శ్రీ వెంకటకృష్ణయ్య నాయుడు (ప్రభృతులు ప్రారంభోత్సవ సభకు హాజరయ్యారు.

కళాశాలాభివృద్ధికి ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి కృషిచేయాలని డా॥ రామ్‌లాల్ ప్రబోధించారు. విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ కుప్పుస్వామి వందన సమర్పణతో సభముగిసింది.

పురపాలక సంఘం

చెయిర్మన్ శ్రీ రాజేంద్రన్ అధ్యక్షతన స్థానిక పురపాలక సంఘం సమావేశమై, త్వరలో యిచ్చటికి రానున్న ద్రవిడ అభ్యుదయ సంఘ నాయకుడు శ్రీ సి. ఎన్. అన్నాదురైకి స్వాగత పత్రమును సమర్పించవలెనని ఏకగ్రీవంగా ఆమోదించింది. (స్వ. వి.)

గండేపూడిలో వేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

మూటూరు పంచాయతీ సమితిలోని 'గండేపూడి లో ఈనెల 15 నుండి ఆ గ్రామస్థ వేద విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఇప్పటికి రు 120, రెండుబస్తాల బియ్యము ప్రాగుచేశారు. ఇందుకుగాను శ్రీయుతులు అడుసుమిల్లి లోటీశ్వరరావు, తప్పల్లయ్య, బి. కృష్ణమూర్తి, జి. ఎరకయ్య చప్పా రాములు, కళారి ముత్యాలు గార్లతో కూడిన ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు. సమితి ప్రాంతంలోని చినలింగాల, పాలపురం గ్రామాలలో మధ్యాహ్న భోజన కేంద్రాలు నడుపబడుచున్నవి. ఇతర గ్రామాల్లో కూడా ఇటువంటి కేంద్రాల ఏర్పాటుకు సమితి అధ్యక్షుడు శ్రీ ఘంటా కృష్ణమూర్తి, సమితి ఉద్యోగులు కృషిచేస్తున్నారు. (స్వ. వి.)

పాలకొల్లులో పౌరి టెక్నిక్ కళాశాల కృషి

పాలకొల్లు సెప్టెంబరు 24. పాలకొల్లు పురపాలక అధ్యక్షులు శ్రీ బోళ్ల వెంకట సుబ్బారావు అధ్యక్షతన పాలకొల్లు పురప్రముఖులు పురపాలక సంఘంలో సమావేశమై 1962లో ఇక్కడ పౌరి టెక్నిక్ కళాశాల స్థాపనకుగాను వచ్చే డిసెంబరు ఆఖరుకు తమ వాటాధనంగా సుమారు నాలుగు లక్షల రూపాయలు వసూలు చేయాలని తీర్మానించారు. ఈ కళాశాలకు మొత్తం 15 లక్షలు ఖర్చుకాగలదు.

ఈ కృషిలో మంత్రి శ్రీ అట్లూరి సత్యనారాయణరాజు సహకారానికి వీరు విజ్ఞప్తి చేశారు. లక్ష రూపాయలు లేదా అంత కిమ్మతుచేసే స్థలం ఇచ్చిన వారికే ఈ కళాశాలకు పెట్టాలని హామీ తీర్మానించారు. పురపాలక సంఘం చెయిర్మన్ శ్రీ సి. సూర్యారావును కన్వీనరుగా ఎన్నుకున్నారు.

విజయవాడ బట్టలపెరక సంఘం నూతన కార్యవర్గం

విజయవాడ, సెప్టెంబరు 30: ఈ పట్టణ రిటైల్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ శిష్టా శ్రీపతిశాస్త్రి, ఉపాధ్యక్షుడు శ్రీ రాళ్లం బసవయ్య, కార్యదర్శి శ్రీ మాజేటి రామమోహనరావు, యితర సభ్యులకు వంగలగిరి మాధవ్ వీవర్స్ శ్రీయుతులు దామర్ల కోటయ్య, చిట్టా కోటిస్వామి, గోలి సాంబయ్య, కేశవం లక్ష్మీనారాయణ, రావెల వెంకటేశ్వర్లు యిటవల తేనీటివిందు చేశారు.

ఈ సందర్భంలో పభికు పట్టణ కోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ చింతా సర్వారావు అధ్యక్షత వహించారు. వక్తలంతా ఐకమత్యంతో సంఘాన్ని పటిష్ఠం చేసికోవలసిన ఆవశ్యకతను ఆయన వివరించారు. ప్రభుత్వంతో వర్తకులు సామరస్యభావం నెలకొల్పుకొంటూ ప్రజల మన్ననలను పొందాలన్నారు.

శ్రీ లక్ష్మీపతిశాస్త్రి కృతజ్ఞతలు తెలుపుతూ సంఘ అభివృద్ధికు కృషి చేస్తానన్నారు. (స్వ. వి.)

ఆంధ్రప్రదేశ్ ఖాదీ సేవాసమితి

ఆంధ్రప్రదేశ్ ఖాదీ సేవాసమితి సభ్యులు శ్రీ యల్లపు అప్పారావు అధ్యక్షతన సమావేశమై (పాయకరావుపేట—కొప్పర్తి భవనంలో) క్రింది కార్యవర్గమును ఎన్నుకున్నారు. శ్రీయుతులు చెక్కల రాములు (అధ్యక్షుడు), గట్టెం సూర్యారావు (ఉపాధ్యక్షుడు), పీచ్చిక వీరరాజు (కార్యదర్శి), యల్లపు అప్పారావు (సంయుక్త కార్యదర్శి), చెక్కల సాంబమూర్తి (కోశాధికారి), వేగి కొండయ్య (స. కా.), శెట్టి చంద్రరావు (కార్యవర్గ సభ్యులు) జిల్లాలో కార్యవర్గ సభ్యులను ఎన్నుకొనుటకు తీర్మానించడమైనది.

శిలలుదొర్లి రైళ్లరాకపోకలకు ఆటంకం

బొంబాయి, సెప్టెంబరు 29. పడమటి కనుమలలో విపరీతమైన వానలమూలంగా శిలలుదొర్లి కర్జత్, ఖండాలమధ్య రైలు మార్గానికి అడ్డంగా పడటంవల్ల రైళ్ల రాకపోకలలో నేడు పెక్కుగంటలు ఆలస్యం అయింది.

ప్రతివారికీ అర్థమయ్యే సులభమైన హిందీ అభివృద్ధి

ఢిల్లీసభలో పలువురి అభిప్రాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 1: 'ఏరకపు హిందీని అభివృద్ధిచేయాలి' అనే ప్రశ్న జాతీయసమైక్యతామహాసభలో నేడు చర్చకు వచ్చింది.

ఈ సమయంలో మహాసభ లాంఛనప్రాయంగా ఒక నిర్ణయానికి రాలేదు. కాని ప్రతివారికీ అర్థమయ్యే సులభమైన హిందీని అభివృద్ధిచేయాలనీ, కేవలం విద్యావంతులకు మాత్రమే అవగాహన అయ్యేహిందీవల్ల ప్రయోజనం లేదనీ సాధారణాభిప్రాయంగా ఉంది.

ప్రఖ్యాతి హిందీ పండితుడు శ్రీ ఆర్. డి. దినకర్ మాట్లాడుతూ హిందీపదాలు రూపొందించేఅధికారులు హిందీని నాశనంచేస్తున్నారని ఆరోపించారు.

అంతట ప్రధాని నెహ్రూ 'ఆ విషయం మీ ప్రక్కన కూర్చున్న ఆయన చెవిలో ఊదండి' అన్నారు. సభికులు ఘొల్లుమని నవ్వారు.

ఈ మాట విని శ్రీ దినకర్ ప్రక్కన కూర్చున్న సమాచార ప్రసారశాఖల మంత్రి శ్రీ బి. వి. కేస్కర్ ఉలిక్కిపడి 'అయ్యా సేనానిమయం అంగీకరిస్తున్నాను' అన్నారు.

శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ 'ఇరవై సంవత్సరాలలో రూపొందించిన హిందీ అర్థం కావటం బాల కష్టంగా ఉంది' అని అన్నారు.

ఇటీవల తమకు మాస్కోలో జరిగిన ఒక అనుభూతిని ప్రధాని ఈ సందర్భంగా వివరించారు.

'మాస్కో విశ్వవిద్యాలయంలో ఒక రష్యన్ యువతి చాల జాగ్రత్తగా హిందీభాష నేర్చుకుంది. నేను మాస్కోలో హిందీభాషా ప్రసంగించాను ఆమెకు నా హిందీఅర్థం కాలేదు. అయితే ఆమె హిందీ బాగా నేర్చుకుంది. కాని ఆ హిందీ సంస్కృతభూయిష్టమైంది. నే మాట్లాడుతున్నంతసేపూ ఆమె మహాసముద్ర మధ్యాన ఉన్నట్లుంది' అని ప్రధాని అన్నారు.

'ఆ తరువాత తాష్కెంటు వెళ్లాను. అక్కడి ప్రజలకు నా హిందీ ప్రసంగంలోని అనేక ఉర్దూ మాటలు అర్థం అయినాయి. నా ప్రసంగంలోని కొన్ని పదాలు వారికి తెలియటంతో వారికి మన ఎడల సౌభ్రాతృత్వభావం అంకురించింది' అని ప్రధాని మరొక అనుభవాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.

శబ్దవిస్తరణ యంత్రాల సమృద్ధి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: వచ్చే ఎన్నికల సందర్భంలో శబ్దవిస్తరణ యంత్రాల సమృద్ధి [illegible] ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు హామీ ఇచ్చారు.

కిరూనులజిల్లా చిన్నతరగతి ఉద్యోగుల మహాసభ

కర్నూలు, సెప్టెంబరు 26: "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖలతరగతికి చెందిన ఉద్యోగుల కష్ట నష్టాలను తెలుసుకొనేందుకు పుష్కలతి శాఖాధికారులతో కూడిన పరిష్కార సహకారసంఘాన్ని ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారు" అని నిన్న జరిగిన కర్నూలుజిల్లా శాఖల తరగతి ఉద్యోగుల సంఘ ప్రారంభోత్సవంలో అఖిల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖలతరగతి ఉద్యోగుల కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. భద్రయ్య తెల్పారు.

ఈ సమావేశానికి జిల్లాలోని ఆ వివిధ శాఖలలో పనిచేసే శాఖలతరగతి ఉద్యోగులంతా హాజరైనారు.

జిల్లా జాయింట్ కలెక్టరు శ్రీ గురుదాస్ మాట్లాడుతూ సంఘాలు క్రమశిక్షణతో, న్యాయమైన కోరికలతో వుండాలన్నారు. జిల్లా సానిటరీ ఇంజినీరింగ్ ఉద్యోగులసంఘం అధ్యక్షుడు శ్రీ డి. ఎస్. నాయుడు సభను ప్రారంభించారు. సంఘ ఆధ్యక్షుడు శ్రీ మహమ్మద్ మురుజా సంఘ ఆశయాలను, అవసరాలను గురించి వివరించారు.

తరువాత ఈ క్రింది వారిని నూతన కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు శ్రీ బి. వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. మద్దిలేటి, సహాయ కార్యదర్శులు శ్రీయుతులు నాగోజీరావు, కె. ప్రాణేశ్వరరావు. కోశాధికారి శ్రీ సి. నాగేంద్రప్ప, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ టి. నాజరయ్య యింకా 27 మంది సభ్యులు.

కృష్ణారావుపేట సేవా సహకార సంఘం

పోలవరం బాకు కృష్ణారావు పేటలో ఈనెల 17 న సేవా సహకార సంఘానికి ఏలూరు సర్కిల్ సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రార్ శ్రీ డి. కుమారస్వామి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ రెడ్డి కుమారయ్య పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగసభకు బి. డి. ఒ. అధ్యక్షత వహించారు. సాంఘిక వ్యవసాయ కార్యక్రమాలక్రింద సేవాసహకార సంఘాల ప్రాముఖ్యతను వివరిస్తూ అధికారి అవధికారులు ప్రసంగించారు. (స్వ. వి.)

అట్లూరి సందర్శించగలరని నేడక్కడ తెలియవచ్చింది.



రిసర్చ్ కెమికల్ లాబొరేటరీస్
మద్రాసు & బెంగుళూరు

'ఆస్ప్రో' వేసుకోండి తలనొప్పినుండి స్వస్థత పొందండి



ఈ పిలిపోయిన నొప్పిగా ఉంటే మందులు పనిచేయవు. 'ఆస్ప్రో' వేసుకోండి మీకు నొప్పి పోయినట్లు దాస్తారు. మీకు ఆయుర్దాయం ఉన్నకొద్దీ మీకు కలుగుతుంది కాని రేపటివాడ కలిగే మందగొడితనమును లేక విస్తారం ఉండదు.

'ఆస్ప్రో' నొప్పిని, తల నొప్పిని కొంచెమరియు పళ్లనొప్పులను మరియు ఒళ్లు నొప్పులను పోగొట్టుతుంది.

నొప్పుని పోగొట్టి, జ్వరమును తగ్గించే మందులకు అన్నిటికి వినియోగపడు ఆరోగ్య కాపాడ్లను నిరోధించేదు. ప్రత్యేక గుణములుగల ఒక మందును వారు ఎట్టి యాపంచేసి అది మిమ్మల్ని హాయిగా, క్షేమగా మరియు బాగానూ ఉంచుతుంది —అదే 'ఆస్ప్రో'!

N నికొలంసవారి తయారు

వెంటనే గుణము — కలిగించే మందును వెనకా ముందూ చూడక వేసుకోండి!

ఆస్ప్రో చేకూర్చే ఆరోగ్యము పొందండి

స్నానం చేయాలంటే హమామ్‌తో చేయాలి
హమామ్
కుటుంబంలో అందరికీ ప్రీతికరమైన సబ్బు
...మరియు చాలా కాలము వాడుటకు పనికి వస్తుంది!
టాటా ఉత్పత్తి

మీకు ఖర్చుకు మించిన విలువ అత ఉత్తమమైన ఎవరెడీ
రేడియో బ్యాటరీలనుండియే అభిస్తుంది



రేడియో బ్యాటరీలు
వాడని సమయములందు పోయిన—శక్తి తిరిగి చేకూర్చుకొనే పద్ధతిలో వున్నది
మీ నోటాపుయోగములన్ని ఎవరెడీ రేడియో బ్యాటరీలు మాత్రమే మీ కివ్వగలవు:
* 'ఎవరెడీ' బ్యాటరీలు తాలూకాలం మన్నుతాయి. మీరు అన్నపెట్టిన హామ్మురంగా ఎక్కువ విలువ యిస్తాయి.
* రక్షకవర్తనము కార్బనుగు ఉపయోగించి మిదిమోస్తో పెర్చ్ నిర్మాణమును ఒక కొత్త పద్ధతి. దిన్నపైన పారుపు తక్కువ అయినప్పటికీ అధికశక్తి గల్గి యున్నందున క్రమబద్ధంగా వినియోగించి దీర్ఘకాలము పని చేయును.
* మనదేశపు వాతావరణానికి తగినట్లుగా తయారు చేయబడినవి కాబట్టి ఏ వారలు చేకుండా పనిచేస్తాయి.
యూనియన్ కార్బయిడ్ ఇండియా లిమిటెడ్
NCR 3593

మమతతో నిండిన మాతృ ప్రపంచంలోనికి
అత్యంత శ్రేష్ఠమైన వాటికే అనుమతి...

కుటుంబ శ్రేయస్సును తల్లివాడేది డాల్డా!



ఆటలో మగ్నమైన పిల్లలు, ప్రియమైన తల్లికి ముదము చేకూర్చి ఇంటిని ఆనందమయ మొనరించు .... ఆమె ఏమిచేసినా సురక్షితమైన జాగ్రత్త వహించుటకు, సర్వదా శ్రేష్ఠమైనదే ఎన్నుకొనుటలో అత్యంత శ్రద్ధకు వలితం ఆదే.... వారు ఆత్మాప్యాయంగా మెచ్చుకొనే అమోఘమైన రుచిగలకూరలు, ఫలహారాలు, డాల్డా వంటకాలు - ఆమె తెలివిగా ఎన్నుకున్న వంటసారన! ఉత్తమ వనస్పతి మానెలలో తయారైన డాల్డా శుద్ధమైనది. ఎదిగే పిల్లల శ్రేయస్సు కోసం దీనిలో నిటమినుడు చేరియున్నవి. వంటకాలను ఎంతో లోగ్యమొనరించే డాల్డా ... సర్వదా మనదే!

ఈ రుచికరమైన డాల్డా వంటకాలను రుచి చూడండి.
పూరీలు

కప్పు పెళుసుగల్లు (హార్డ్‌వీట్)	...	1 కప్పు పరిగి పొరిచేయబడినది.
ఉప్పు	...	1 పెద్దచప్పటి-అర్థంగా
		తరగబడినది.
నీళ్లు	...	3 గ్లాసులు, మరిచేయ
కరివేపాకు పొడి	...	2 టీ చెంచాలు
తులసి పొడి	...	1 టీ చెంచాలు
కరివేపాకు	...	3 టీ చెంచాలు
కారం పొడి	...	తగినంత
నెయ్యి	...	చిరిపి తగినంత
కొత్తిమీర ఆకులు	...	కొద్దిగా, తరిగినవి
డాల్డా	...	4 పెద్దచెంచాలు

పిండి పిసికేటప్పుడు పిండిలో కలుపుకోవలెను. తగినన్ని మసాలాపొడులు ఉప్పుతోపాటు కలుపుకొనవలెను. నెయ్యి, కొత్తిమీరనేర్పి చేయాలి తరిగిన. దాదాపు పిండి పొడి, పిండి పూరీలకూ సందడగునట్లు 4 గంటల వర్షించి వడ్డించు.

DALDA

DL.70-X75 TL. డాల్డా వనస్పతి-రుచికరమైన వంటకాలకు పెట్టింది పేరు హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad 5703